


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL  ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి  శుక్రవారం 26-08-2022  సంపుటి : 04  సంచిక : 09  పేజీలు : 4  వెల : రూ


# సామాజిక న్యాయానికి పెద్ద పీట



అన్ని వర్గాలకూ ప్రాధాన్యత

దేశ స్వాతంత్ర సమరాన్ని ఒక మగ్గం మార్చేసింది

మగ్గం నేసే నేతన్నలకు అండగా తమ ప్రభుత్వం

ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి

వైఎస్సార్ నేతన్న నేస్తం నాల్గవ విడత నిధుల పంపిణీ

అమరావతి,అగస్టు25(: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశామన్నారు ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి. ఈ దేశ స్వాతంత్ర సమరాన్ని ఒక మగ్గం మార్చేసిందని, అలాంటిది మగ్గం నేసే నేతన్నలకు అండగా తమ ప్రభుత్వం నిలబడుతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. అన్ని వర్గాలకూ ప్రాధాన్యత ద్వారా సామాజిక న్యాయంలో సరికొత్త అధ్యయానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని సీఎం జగన్ తెలిపారు. గురువారం పెడన వద్ద వైఎస్సార్ నేతన్న నేస్తం నాల్గవ విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో జగన్ మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం చేనేత రంగానికి అండగా నిలవలేదని, నేతన్నల జీవితాలను తన పాదయాత్రలో గమనించా గనుకే అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్న నేస్తం పథకం తీసుకొచ్చానని సీఎం జగన్ చెప్పారు. ఇప్పటివరకు వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా లబ్ధిదారులకు రూ. 776.13 కోట్లు సాయం అందించామని ఆయన గుర్తు చేశారు. ఈ నాలుగేళ్లలో ప్రతి కుటుంబానికి ఏడాది రూ.24 వేల చొప్పున.. ఇప్పటిదాకా రూ.96 వేలు సాయం అందించామని, లంచాలకు అవకాశం లేకుండా నేరుగా ప్రభుత్వ సాయం అందిస్తున్నామని ఆయన అన్నారు. వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ నేతన్న పథకం ద్వారా లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతోందని, ఇప్పటివరకు నేతన్నల సంక్షేమం కోసం రూ.2,049 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, గతంలో ఏ ప్రభుత్వం ఇంతలా సాయం అందించలేదని సీఎం జగన్ తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చాక నేతన్నల ఆదాయం మూడు రెట్లు పెరిగింది. ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాం. చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా మార్కెటింగ్ చేస్తున్నాం. ఇవాళ 80, 546 మంది నేతన్నలకు రూ.193.31 కోట్లు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క చేనేత మాత్రమే కాదు.. అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్నాం. చంద్రబాబు పవర్‌లో ఉన్నప్పుడు ఒకే వర్గానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం చేసిన ప్రభుత్వం మాది. కేబినెట్‌లో 70 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే. మూడేళ్లలో నలుగురు బీసీలను రాజ్యసభకు పంపాం. శాసన మండలి సీట్లను బడుగు, బలహీన వర్గాలకే ఇచ్చాం. శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్ ఏర్పాటు చేశామని సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో విపక్షాలు తప్పుడు విమర్శలు చేయడమే ఇప్పుడు వాళ్ల పనిగా పెట్టుకుంటున్నారని, జరుగుతున్న మంచిని ఓర్వలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సీఎం జగన్. అన్ని వర్గాలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించామన్న ఆయన.. ప్రజలు వాస్తవాన్ని గ్రహిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పేదరికం నుంచి మహిళలు, బలహీనవర్గాలు బయటపడాలి. పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలి. వందశాతం ఫీజు రీఎంబర్స్ మెంట్ అందిస్తున్నాం. పిల్లలకోసం విద్యాదీవెన, వసతి దీవెన అందిస్తున్నాం. ఇంగ్లీష్ మీడియంలో చదవాలి. నాడు నేడు ద్వారా స్కూళ్ళ రూపురేఖలు మారుస్తున్నాం. 31 లక్షలమందికి ఇళ్ళ పట్టాలు అందిస్తున్నాం. శరవేగంగా ఇళ్ళ నిర్మాణం జరుగుతోంది.రెండుమూడు లక్షల కోట్లు ఇళ్ళ ఆదాయం అక్కాచెల్లెమ్మలకు అందించబోతున్నాం. ప్రతి పథకం మహిళల గురించి ఆలోచించాం. ఇన్ని మంచి పనులు జరుగుతున్నాయని జీర్ణించుకోలేనివారున్నారు. కుళ్ళు, కుతంత్రాలు చేసేవాళ్ళున్నారు. కుట్రదారులు ఎలా వున్నారో చూడండి. అప్పట్లో ఇచ్చిన సీఎం పదవి తమ వాళ్ల కోసం. తన ఎల్లో మీడియా కోసం.. రాష్ట్రాన్ని దోచుకో, పంచుకో, తినుకో అన్నట్టుగా చేశారు. గతంలో చేసిన పాలన %ఙూ% స్కీం చేశారు. ఆనాడు ఉన్నది ఇదే బడ్జెట్.., ఆనాడు ఉన్నది ఇదే రాష్ట్రం. మన రాష్ట్రంలో అప్పులు తక్కువే చేస్తున్నాం. మనం ఇప్పుడెలా చేస్తున్నాం. లక్షా 65 వేల కోట్లు అక్కాచెల్లెమ్మలకు బటన్ నొక్కి ఇవ్వగలిగాం. ఇవాళ వివక్ష లేదు.. లంచాలు లేవు. నేరుగా అకౌంట్ల లోకి డబ్బులు పడుతున్నాయి. నాకు వీళ్ళమాదిరిగా పత్రికలు, టీవీ ఛానెళ్ళు లేవన్నారు. అనంతరం నేతన్న నేస్తం పథకం ద్వారా నిధులు విడుదలచేశారు సీఎం జగన్. మచిలీపట్నం పోర్టుకు కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.తాను ఈ సభలో మాట్లాడటానికి మైక్ పట్టుకున్న తర్వాత ఒక శుభవార్త కూడా వచ్చిందని, అది ఏమిటంటే మచిలీపట్నం పోర్టుకు కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమని సీఎం జగన్ తెలిపారు. గురువారం పెడన వద్ద వైఎస్సార్ నేతన్న నేస్తం నాల్గవ విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో సీఎం జగన్ ప్రసంగించారు. దీనిలో భాగంగా మచిలీపట్నం పోర్టుకు కోర్టు అనుమతి ఇచ్చిన విషయాన్ని వెల్లడించారు సీఎం జగన్. పోర్టుకు కోర్టు అనుమతి ఇవ్వడం శుభపరిణామం అన్న సీఎం జగన్.. త్వరలో మచిలీపట్నం

# కుప్పంలో టెన్షన్..టెన్షన్



చిత్తూరుచిత్తూరు జిల్లా కుప్పం లో టెన్షన్ వాతావరణం నెలకొంది. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రస్తుతం కుప్పం లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో వైస్సార్సీపీ శ్రేణులు చంద్రబాబు కు వ్యతిరేకంగా ప్లెక్సీలు కట్టడం..పర్యటన కు అడ్డుకోవడం వంటివి చేస్తుండడంతో టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చంద్రబాబు రామకుప్పం మండలం కొల్లుపల్లి లో పర్యటిస్తుండగా.. టీడీపీ, వైస్సార్సీపీ వర్గాలు ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. ఈ రాళ్లదాడి ఘటనతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు చంద్రబాబు రెండో రోజు పర్యటనలో అనూహ్యంగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పోలీసులు భారీ మోహరించి భద్రతను కట్టుదిట్టం చేశారు.వైస్సార్సీపీ, టీడీపీ కార్యకర్తల పోటాపోటీ నిరసనలు, బల ప్రదర్శనలకు రెడీ అవడంతో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఎస్పీ ఆదేశాలతో ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. అంతేకాదు విద్యాసంస్థలకు కూడా సెలవు ప్రకటించారు. ఎప్పటికప్పుడు కుప్పంలో పరిస్థితిని పోలీసు అధికారులతో సమీక్షిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఇతర జిల్లాల పోలీసు బలగాలు కుప్పానికి పిలిపించారు.టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించాల్సిన అన్నాక్యాంటిన్ దగ్గర ఉద్రిక్తత చోటు చేసుకుంది. చంద్రబాబుకు వ్యతిరేకంగా వైసీపీ శ్రేణులు నిరసనకు దిగారు. కుప్పంలో చంద్రబాబు పర్యటన నేపథ్యంలో టీడీపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ప్లెక్సీలను.. వైసీపీ కార్యకర్తలు చించివేశారు. అలాగే ప్యాలెస్ రోడ్డులో ఉన్న తెలుగుదేశానికి సంబంధించిన బ్యానర్లు, కౌటౌట్లు ధ్వంసం చేశారు. దీంతో కుప్పంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. మరోవైపు చంద్రబాబు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న వైసీపీ



కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, వైసీపీ కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఆందోళన చేస్తున్న వైసీపీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్?కు తరలించారు.రెండో రోజు పర్యటనలో భాగంగా కుప్పం బస్టాండ్ వద్ద చంద్రబాబు ప్రారంభించాల్సిన అన్నా క్యాంటీన్ ను వైసిపి కార్యకర్తలు ధ్వంసం చేశారు. అంతేకాకుండా టిడిపి బ్యానర్లను చించేసి, ఫర్నిచర్లను విరగొట్టారు. దీనికి నిరసనగా కుప్పంలో నడిరోడ్డుపై కూర్చొని చంద్రబాబు నిరసన తెలిపారు. ఆగ్రహించిన టిడిపి కార్యకర్తలు ఎమ్మెల్యే భరత్ ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

# జర్నలిస్టులకు గుడ్‌న్యూస్..

ఇళ్ల స్థలాల కేటాయింపుకు సుప్రీం గ్రీన్‌సిగ్నల్



న్యూఢిల్లీ: జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు, నిర్మాణానికి సుప్రీంకోర్టు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్ జర్నలిస్టులు సుదీర్ఘకాలంగా ఇళ్ల స్థలాల కోసం పోరాడుతున్నారు. జర్నలిస్టులు, బ్యూరోక్రాట్లు, ప్రజా ప్రతినిధులకు ఇళ్లస్థలాల కేసులో విచారణ జరిగింది. జర్నలిస్టుల వ్యవహారాన్ని బ్యూరోక్రాట్లు, ప్రజా ప్రతినిధులతో ముడిపెట్టకూడదని చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. ఈ మేరకు జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు 12 ఏళ? క్రితం ప్రభుత్వాన్ని స్థలాన్ని కేటాయించింది. ఐఏఎస్, ఐపీఎస్‌ల గురించి నేను మాట్లాడటం లేదు. ఓ చిన్న జర్నలిస్టు ఎందుకు ఇబ్బందిపడాలి?. రూ.8వేల నుంచి రూ.50వేల వరకు జీతం తీసుకునే 8వేల మంది జర్నలిస్టుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకుంటున్నాం. వారికి భూమి కేటాయించారు. కానీ అభివృద్ధి చేయలేదు. వారంతా కలిసి స్థలం కోసం రూ.1.33 కోట్లు డిపాజిట్ చేశారు. జర్నలిస్టుల స్థలాన్ని వారు స్వాధీనం చేసుకోవడానికి మేం అనుమతిస్తున్నాం. వారి స్థలంలో నిర్మాణాలు కూడా జరుపుకోవచ్చు. ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీలకు సంబంధించిన మిగతా కేసును ఇంకో బెంచ్ ముందు లిస్ట్ చేయాలని సీజేఐ ఎన్వీ రమణ ఆదేశించారు.

## జీఎస్డీపీలో ఏపీ టాప్

విజయవాడ, ఆగస్టు 25 ఆంధ్రప్రదేశ్ మరో ఘనత సాధించింది. జీఎస్టీడీపీలోనే ఇండియాలోనే నెంబర్‌వన్‌గా నిలిచింది. గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌లో ఎవ్వరికీ అందనంత ఎత్తుకు చేరింది. 2021-22 ఫైనాన్షియల్ ఇయర్‌లో ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి 11.43శాతానికి పెరిగి టోటల్ ఇండియాలోనే టాప్ ప్లేస్ సొంతం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ నెంబర్‌వన్‌గా నిలవడంపై సంతోషం వ్యక్తంచేశారు సీఎం జగన్. దేశ సగటు 8.7శాతం ఉంటే ఏపీ మాత్రం 11.43శాతం సాధించి టాప్‌లో నిలిచిందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.దేశ సగటు కంటే, ఆంధ్రప్రదేశ్ వృద్ధి రేటు ఎక్కువగా ఉండటం గొప్ప విజయం సీఎం జగన్ హర్షం వ్యక్తంచేశారు. దీనికి, వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తోన్న పారదర్శక విధానాలే కారణమన్నారు. స్కూల్స్, హాస్పిటల్స్ డెవలప్ కోసం చేపట్టిన నాడు-నాడు, వెల్ఫేర్ స్కీమ్ వల్లే ఇది సాధ్యమైందన్నారు

# 'గుడ్ బై వైసీసీ.. సారీ సీఎం జగన్'.. వైసీపీకి కాటసాని రాజీనామా!

నంద్యాల జిల్లా : వైసీపీలో అంతర్గత విబేధాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. మొన్న గుంటూరులో మాజీ మంత్రి ఇంటి వద్ద ఎమ్మెల్యే దీక్షకు దిగగా.. సీఎం సొంత జిల్లాలో మరో సీనియర్ నాయకుడు జగన్‌కు షాకిచ్చారు. బనగానపల్లికి చెందిన సీనియర్ వైసీపీ నేత కాటసాని రమాకాంత్‌రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఫేస్‌బుక్ వేదికగా ఒక వాక్యం రాసిన కాటసాని.. అటు పార్టీ కార్యకర్తలకు, ఇటు అధిష్టానాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తారు.'గుడ్బై బై వైఎస్సార్‌సీపీ..!!! సారీ సీఎం వైఎస్ జగన్' అంటూ ఏక వాక్యంతో ఫేస్‌బుక్ పేజీలో తన రాజీనామా నిర్ణయాన్ని కాటసాని



రమాకాంత్‌రెడ్డి ప్రకటించారు. తానెందుకు పార్టీకి రాజీనామా చేస్తున్నదీ వెల్లడించలేదు. కాటసాని కుటుంబానికి చెందిన కీలక నేత పార్టీకి గుడ్‌బై చెప్పడంతో నంద్యాల, బనగానపల్లి రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.రమాకాంత్‌రెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరుడి కుమారుడు. ప్రస్తుతం అవుకు మండలం పరిధిలోని గుండ్ల సింగవరం గ్రామ సర్పంచ్‌గా ఉన్నారు. ఇప్పటివరకు కాటసాని కుటుంబం మొత్తం వైసీపీలో ఉన్నది. ఈ నేపథ్యంలో రమాకాంత్‌రెడ్డి పార్టీని వీడటం చర్చనీయాంశంగా మారింది.

# అన్నమయ్య సంకీర్తనలన్నీ వెలికి తీస్తాం : టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి



తిరుపతి : తాళ్ళపాక అన్నమాచార్యులవారు శ్రీ వేంకటేశ్వరస్వామిని కీర్తిస్తూ రచించిన 32 వేల సంకీర్తనల్లో 14 వేల సంకీర్తనలు మాత్రమే వెలుగుచూశాయని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. వీటంన్నింటినీ స్వర పరచి ప్రజా బాహుళ్యంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా మిగిలిన సంకీర్తనలను కూడా వెలికి తీసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. అన్నమాచార్య సంకీర్తనలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎస్వీబీసీ ద్వారా టీటీడీ రూపకల్పన చేసిన అదివో అల్లదివో కార్యక్రమ విజయోత్సవ సభ బుధవారం రాత్రి మహతి ఆడిటోరియంలో కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.15 ? 25 ఏండ్ల వయస్సున్న యువతీ యువకులు అన్నమయ్య సంకీర్తనలను పోటీపడి ఆలపించడం సంతోషదాయకమని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. నేటి తరాన్ని ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించాలనే సత్సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం సంతోషదాయకమన్నారు. అన్నమాచార్య సంకీర్తనలలోని సంగీత, సాహిత్య, భక్తి అంశాలలోని మాధుర్యాన్ని ఇవాల్టి యువతీ, యువకులకు అందించేందుకు ఈ కార్యక్రమం చక్కగా ఉపయోగపడుతుందని చెప్పారు. అన్నమాచార్య సంకీర్తనలకు అర్థతాత్పర్యాలపై లోతైన విశ్లేషణ చేసి భక్తులకు అందుబాటులో ఉంచేందుకు కృషి జరుగుతున్నదని చెప్పారు.

ఆ అదృష్టం ఘంటసాలదే : శ్రీమతి సుశీల

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో కూర్చుని ఆయనపై పాట పాడే అదృష్టం ఘంటసాలకు మాత్రమే దక్కిందని ప్రముఖ నేపథ్య గాయని, పద్మభూషణ్ శ్రీమతి పీ సుశీల చెప్పారు. ప్రపంచమే హద్దుగా ఎస్వీబీసీ ఆధ్యాత్మిక ప్రయాణం సాగుతుండటం అభినందనీయమన్నారు. దివంగత ఎస్పీ బాలసుబ్రమణ్యం ఎందరో నూతన గాయకులను వెలుగులోకి తెచ్చారని, అలాంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని చెప్పారు. స్వామి వారి నామ సంకీర్తన పలకడం తన పూర్వ జన్మ సుకృతమని శ్రీమతి సుశీల చెప్పారు.ఈ కార్యక్రమంలో కర్ణాటక సంగీత విద్వాంసురాలు పద్మభూషణ్ శ్రీమతి సుధా రఘునాథన్, ప్రముఖ సినీ సంగీత దర్శకుడు విద్యాసాగర్, సినీ నేపథ్య గాయని శ్రీమతి ఎస్పీ శైలజ, ఎస్వీబీసీ చైర్మన్ సాయి కృష్ణ యాచేంద్ర, టీటీడీ ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, జేఈఓ శ్రీమతి సదా భార్గవి, సీవీఎస్ఓ నరసింహ కిషోర్, ఎస్వీబీసీ సీఈఓ షణ్ముఖ కుమార్, శ్రీమతి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఎస్వీబీసీ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.మొత్తం 35 ఎపిసోడ్లతో రూపొందించిన అదివో అల్లదివో కార్యక్రమంలో 138 మంది గాయనీ గాయకులు పాల్గొనగా.. తొమ్మిది మంది ఫైనల్ పోటీలకు ఎంపికయ్యారు. మొదటి స్థానంలో కుమారి ఆశ్రిత, రెండవ స్థానంలో కుమారి శ్రీ ధృతి, మూడో స్థానంలో చిరంజీవి కార్తికేయ నిలిచారు. వీరికి నగదు బహుమతితో పాటు స్వామివారి చిత్ర పటాలు సర్టిఫికెట్ అందించి శాలువాతో సత్కరించారు. రన్నరప్ గా కుమారి మోనీషా, కుమారి అనూష, కుమారి శ్రీశృతి, కుమారి లక్ష్మి శైలజ, కుమారి శ్రీవైష్ణవి దేవి, కుమారి నమ్రత నిలిచారు.

# సంపాదకీయం

శుక్రవారం 26-08-2022

## ఉక్రెయిన్ రష్యా మధ్య ఆరు నెలల యుద్ధం

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం అయి ఆరు నెలలు గడుస్తోంది. ఇప్పటికీ ఇరు దేశాలు ప్రతీ రోజు దాడులు చేసుకుంటున్నాయి. రష్యా దళాల నుంచి ఉక్రెయిన్ సేనలు ఎదురొడ్డి పోరాడుతున్నాయి. సోవియట్ యూనియన్ నుంచి విడిపోయిన ఉక్రెయిన్.. అమెరికా, యూరప్ దేశాల నేతృత్వంలోని నాటో సైనిక కూటమిలో చేరేందుకు సిద్ధం అయిన తరుణంలో రష్యా, ఉక్రెయిన్ పై ఈ ఏడాది ఫిబ్రవరి 24న ఉక్రెయిన్ పై దండయాత్ర మొదలు పెట్టింది. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య శాంతి నెలకొనలేదు. రష్యా దాడుల్లో ఉక్రెయిన్ అతలాకుతలం అవుతోంది. ఉక్రెయిన్ దేశానికి పాశ్చాత్య దేశాల నుంచి నాటో కూటమి, అమెరికా దేశాల నుంచి సైనిక, ఆయుధ, వ్యూహాత్మక సహాయం అందుతుండటంతో రష్యాకు ఎదురొడ్డి పోరాడుతోంది. బలమైన రష్యా ముందు కేవలం కొన్ని వారల వ్యవధిలోనే మోకరిల్లుతుందని అనుకున్న ఉక్రెయిన్ ఆర నెలలుగా రష్యాతో ఎదుర్కొంటోంది. ఇదిలా ఉంటే తాజాగా యుద్ధం ఆరు నెలలకు చేరిన సందర్భంలో బుధవారం రోజున ఉక్రెయిన్ కు మరో 3 బిలియన్ల డాలర్ల సైనిక సహాయాన్ని ప్రకటించింది అమెరికా. అయితే రష్యాను నిలువరించేందుకు పాశ్చాత్య దేశాలు చేస్తున్న కుట్రలో ఉక్రెయిన్ బలిపశువు అయ్యిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్క్ స్కీ రష్యా నుంచి తమ దేశాన్ని కాపాడాలని అంతర్జాతీయ సమాజానికి పిలుపునిస్తున్నారు. రష్యాపై మరన్ని ఆంక్షలు విధించాలని పలు దేశాలను కోరుతున్నారు. ఇప్పటికే రష్యాపై పాశ్చాత్య దేశాలు పలు ఆర్థిక ఆంక్షలను విధించాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలను తగ్గించుకుంటున్నాయి. అయినా కూడా రష్యా అధ్యక్షుడు పుతిన్ వెనక్కి తగ్గడం లేదు. ఉక్రెయిన్ రాజధాని కీవ్ తో పాటు ఖార్కీవ్, మరియోపోల్, ఎల్వీవ్, సుమీ వంటి నగరాలను రష్యా లక్ష్యంగా చేసుకుని భారీ దాడులు చేసింది. ప్రస్తుతం ఉక్రెయన్ తూర్పు ప్రాంతం నుంచి రష్యా దాడులు చేస్తోంది. ఈ రెండు దేశాల మధ్య యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయి. ఆహార సంక్షో?భం ఏర్పడుతోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 6 నెలలుగా కొనసాగుతోంది. ఉక్రెయిన్ నగరాలపై రష్యా సైన్యం ప్రతిరోజూ క్షిపణులను ప్రయోగిస్తోంది. ఈలోగా అమెరికా పెద్ద వాదన చేసింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు దాదాపు 75,000 మంది రష్యా సైనికులు మరణించడం లేదా గాయపడ్డారని అమెరికా తెలిపింది. రష్యా ఆయుధ స్టాక్ సగానికి పైగా ఉంది. ఇది వ్లాదిమిర్ పుతిన్‌కు పెద్ద ఎదురుదెబ్బగా అభివర్ణిస్తున్నారు. టెలిగ్రాఫ్ నివేదిక ప్రకారం, రష్యా సుమారు 150,000 మంది సైనికులను ఉక్రేనియన్ సరిహద్దుకు మోహరించినట్లు పశ్చిమ అధికారులు అంచనా వేశారు. ఇప్పుడు రెండు వైపుల నుండి మరణించిన వారి సంఖ్య ఖచ్చితంగా అంచనా వేయబడిందని యుఎస్ తెలిపింది. 40,000 మంది రష్యన్ సైనికులు మరణించారని, 10,000 మందికి పైగా గాయపడ్డారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ప్రకటించారు. అదే సమయంలో యుద్ధంలో మరణించిన సైనికుల పేరు లేదా సంఖ్యను రష్యా వెల్లడించలేదు. గత వారం, డైరెక్టర్ రిచర్డ్ మూర్ 60,000 మంది రష్యన్ సైనికులు మరణించారు లేదా గాయపడినట్లు అంచనా వేశారు. ఈ సంఖ్య దాదాపు 80 వేల వరకు ఉంటుందని కొందరు భావిస్తున్నారు. ఈ పోరాటంలో పుతిన్‌ఇప్పటి వరకు చాలా మంది జనరల్స్‌ను కోల్పోయారు. ఉక్రెయిన్‌తో జరిగిన యుద్ధంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఘోరంగా విఫలమయ్యారని బ్రిటన్ గూఢచార సంస్థ అధిపతి కొద్ది రోజుల క్రితం ప్రకటించారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్ సమీపంలో రష్యా సైన్యం మరోసారి క్షిపణి దాడి ప్రారంభించింది. అలాంటి దూకుడు వైఖరి రష్యా నుండి గత కొన్ని వారాల తర్వాత కనిపించింది. రష్యా సైన్యం ఉత్తర చెర్నిహివ్ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఒకవైపు రష్యా క్షిపణి దాడులు నిర్వహిస్తుండగా, ఉక్రెయిన్ అధికారులు దేశంలోని దక్షిణ భాగం ఆక్రమించిన ఖెర్సన్ ప్రాంతాన్ని వెనక్కి తీసుకునేందుకు ప్రతీకార చర్యను ప్రకటించారు. ఖెర్సన్ ప్రాంతం రష్యా సైన్యంచే ఆక్రమించబడింది. దీంతో పాటు అణు ప్రమాదం పొంచి ఉంది. ఇరు దేశాల మధ్య యుద్ధం వల్ల యూరప్ లోనే అతిపెద్దదైన జపోరిజ్జియా అణు విద్యుత్ కర్మాగారం ప్రమాదం అంచున ఉంది. ఈ అణు కర్మాగారం పేలితే..మరో చెర్నోబిల్ తరహా ఘటన పునరావృతం అవుతుంది. అందుకే ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల మధ్య ఈ యుద్ధం మరెన్ని రోజులు జరుగుతుందో తెలియదు

## మళ్లీ తెరపైకి బోర్డర్ వివాదం

రాజమండ్రి, ఆగస్టు 25,తెలుగు రాష్ట్రాలు విడిపోయిన సమయంలో అంతా బాగానేఉంటుంది. అన్నదమ్ములుగానే భవిష్యత్తులో నూ కొనసాగుతాం అంటూ ఎన్నో అనుకున్నాం. కానీ చీటికీ మాటికీ రాజకీయపర సమస్యలు తలెత్తి రెండు రాష్ట్రాల మధ్య ఏకంగా సరిహద్దు సమస్యల్ని పీకల్లోతు తీసుకువచ్చాయి. తెలుగు రాష్ట్రాల మధ్య సరి హద్దు వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ వద్ద రెండు రాష్ట్రాల పోలీసుల మధ్య వివాదం జరిగింది. ప్రాజెక్టుపైకి ఏపీకి చెందిన ఎస్ఐ వాహానాన్ని తెలం గాణ పోలీసులు అనుమ తించలేదు. దీంతో ఏపీ పరిధిలోకి వచ్చిన తెలంగాణ పోలీసు వాహనానికి ఏపీ పోలీసులు చలానా రాశారు. దీంతో రెండు రాష్ట్రాల పోలీసుల మధ్య వివాదం ముదిరింది. చివరికి ఈ పంచాయతీ పోలీస్ ఉన్నతాధికారుల వద్దకు చేరింది. ఇరు పోలీసుల మధ్య రాజీ కుదిర్చే పనిలో పోలీసు పెద్దలు ఉన్నారు.గతంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదం రేగింది. అది ఇరు రాష్ట్రాల అధికారులు హద్దు రాళ్లు పాతడం.. పీకేయడం దాకా వెళ్లింది. ఎప్పటికప్పుడు ఒక రాష్ట్రం అధికారులు రాళ్లు పాతడం.. నెంబర్లు వేయడం.. మరో రాష్ట్రానికి చెందిన అధికారులు పీకేయడం పరిపాటిగా మారింది. ఇది దాయా దులైన రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రగులుతున్న సరిహద్దు వివాదం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వా రావుపేట చెక్‌పోస్టు సమీపంలో ఈ వివాదం తాజాగా మరోసారి వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు సమీప ప్రాంత మైన అశ్వారావుపేట నుంచి అటు పశ్చిమగోదావరికి.. ఇటు తూర్పు గోదావరికి.. మరోవైపు తెలంగాణలోని మిగిలిన జిల్లాలకు రహదార్లున్నాయి. సూర్యపేట- దేవరపల్లి జాతీయ రహదారి ఇక్కడి నుంచే వెళ్తుం టుంది. అయితే రాష్ట్ర విభజన సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య స్పష్టమైన విభజన రేఖ ఉన్న ప్పటికీ అధికారుల వైఖరి వల్ల అప్పుడప్పుడూ ఇలాంటి సరిహద్దు తగాదాలు వస్తూనే ఉన్నాయి. తాజాగా జీలుగుమిల్లి సమీపంలోని చెక్‌పోస్టు దగ్గరలో ఉన్న సరిహద్దు '0' కి.మీ రాయిని తీసి పడేసి.. అశ్వారావు పేట పట్టణం చివర్లో '0' కి.మీ గుర్తును చూపుతూ ఏపీ రోడ్లుభవనాల శాఖ అధికారులు రాయిని పాతారు. దీనిపై స్థానికుల ఫిర్యాదు మేరకు తెలంగాణ అధికా రులు తొలగించారు. దీంతో వివాదం మళ్లీ మొద లైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నపుడు ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రాంతం మొత్తం (పోలవరం ముంపు ప్రాం తం మినహాయించి) తెలంగాణలోకి చేరిపోయింది. అయితే ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన సరిహద్దు అశ్వారావుపేటకు సమీపంలోని జీలుగుమిల్లివద్ద ఏర్పాటైంది. అక్కడే '0' కి.మీ రాయిని ఏర్పాటు చేశారు. ఆ సమీపంలోనే రెండు రాష్ట్రాలకు సంబంధించిన వ్యవసాయశాఖ, ఎక్సైజ్, రవాణా, వాణిజ్య పన్నుల శాఖ, ఇంకా అటవీశాఖలతో కూడిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసుకు న్నారు. ఈ ప్రాంతం గుండానే (సూర్యపేట- దేవరపల్లి) నేషనల్ హైవే 365బిబి వెళ్తూ ఉంది. ఇలా ఏర్పాటై దాదాపు ఏడేళ్లు కావస్తున్నా ఈ ప్రాంతంలో ఇప్పటికీ సరిహద్దుపై వివాదం రగులుతునే ఉంది. స్థానికంగా ఉండే కొందరు ఏపీలోనే ఉంటే బాగుంటుందన్న తమ ప్రయోజనాల కోసం అధికారులను ప్రేరేపిస్తున్నారన్న ఆరోపణ కూడా ఉంది. దీంతో అప్పుడప్పుడూ '0' కి.మీ రాయిని ఉన్నచోట నుంచి తీసి, అశ్వారావు పేటకు సమీపంలో అంటే దాదాపు 120 మీటర్లు పైగా జరిపి ఏర్పాటు చేశారు. దీంతో అప్పటికే అక్కడ నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఏపీలోకి వెళ్లిపోయినట్లయింది.

## నంద్యాల వైసీపీలో గ్రూపుల రచ్చ



కర్నూలు, ఆగస్టు 25, నంద్యాల టీడీపీలో ఉన్న గ్రూపు రాజకీయాలను అనుకూలంగా మలుచుకుని గత ఎన్నికల్లో వైసీపీ పాగా వేసింది. తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలతో మరింత పట్టుబిగించింది అధికారపార్టీ. ఇప్పుడు సీన్ రివర్స్. అప్పట్లో టీడీపీ.. ఇప్పుడు వైసీపీ అన్నట్టుగా గ్రూప్ పాలిటిక్స్ మారిపోయాయి. ఇక్కడ అధికారపార్టీని ఓ రేంజ్‌లో వర్గపోరు వెంటాడుతోంది. స్వపక్షమే శత్రుపక్షంగా మారి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి శిబిరాన్ని ఉలిక్కి పడేలా చేస్తోందట. నిన్న మొన్నటి వరకు శిల్పా కుటుంబానికి లెఫ్ట్, రైట్‌గా ఉన్న వైసీపీ ముఖ్య నేతలు ఒక్కొక్కరుగా దూరం అవుతున్నారట. టీడీపీ కంటే వైసీపీ అసమ్మతి నేతలే శిల్పా ఫ్యామిలీపై పదునైన విమర్శలు చేయడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. అసమ్మతి నేతల్లో కొందరు కండువా మార్చేందుకు సిద్ధంగా ఉన్నరనే ప్రచారం అధికారపార్టీని మరింత కలవర పెడుతోందట.ఎమ్మెల్యే శిల్పా కుటుంబానికి వ్యతిరేకంగా జట్టుకట్టిన వారిలో వైసీపీ నియోజకవర్గ మాజీ ఇంఛార్జ్, పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు మలికిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ నౌమాన్, లీగల్ సెల్ అధ్యక్షుడు తులసిరెడ్డి కీలకంగా ఉన్నారని చెబుతారు. భూమా నాగిరెడ్డి ఆకస్మిక మరణంతో 2017లో వచ్చిన ఉపఎన్నికలో వైసీపీ టికెట్ ఆశించారు రాజగోపాల్‌రెడ్డి. అయితే టీడీపీని వీడి వచ్చిన మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డికి వైసీపీ ఛాన్స్ ఇచ్చింది. నంద్యాల ఉపఎన్నిక ప్రచారానికి వచ్చిన పార్టీ అధినేత జగన్ 14 రోజులు రాజగోపాల్‌రెడ్డి ఇంట్లోనే ఉన్నారు. 2019 ఎన్నికల్లో మరోసారి పార్టీ టికెట్ ఆశించినా.. రాజగోపాల్‌రెడ్డిని ఎమ్మెల్సీని చేస్తామని హామీ ఇచ్చి సర్ది చెప్పారు. శిల్పా రవి బరిలో దిగడం.. వైసీపీ నుంచి గెలవడం చకచకా జరిగిపోయింది.మున్సిపల్ ఎన్నికల్లో తన భార్య లలితను ఛైర్ పర్సన్‌ను చేద్దామని రాజగోపాల్‌రెడ్డి ఆశించారట. అదే పదవికి ఎమ్మెల్యే శిల్పా రవి భార్య నాగినిరెడ్డి కూడా పోటీ పడటంతో.. చివరకు ముస్లిం సామాజికవర్గానికి చెందిన మాబున్నీసాకు పార్టీ ఛాన్స్ ఇచ్చింది. ఇలా వైసీపీలో తనకు పదవులు దక్కకుండా పోవడానికి శిల్పా కుటుంబమే కారణమని రాజగోపాల్‌రెడ్డి అభిప్రాయ పడుతున్నారు. అదే విషయాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు కూడా. ప్రస్తుతం ఎమ్మెల్యే శిల్పా రవితో కలిసి రాజగోపాల్‌రెడ్డి ఎలాంటి కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదు.నౌమాన్ సైతం శిల్పా కుటుంబంపై అసంతృప్తితో ఉన్నారట. వైఎస్ఆర్ హయాంలోనే నౌమాన్ ంఖఖూఅ సభ్యుడిగా పనిచేశారు. 2014లో టీడీపీలో చేరి ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌గా పనిచేశారు. 2019లో వైసీపీలో చేరి మళ్లీ అదే పదవి ఆశించారు నౌమాన్. అలాగే పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు తులసిరెడ్డి గత రెండు దశాబ్దాలుగా శిల్పా కుటుంబంతోనే ఉన్నారు. అయితే ఆయన మార్కెట్ పదవి ఆశించినా దక్కలేదు. ఆయనకు కూడా శిల్పా కుటుంబంపైనే అనుమానాలు ఉన్నాయట. తులసిరెడ్డి, నౌమాన్ ఇద్దరూ ఎమ్మెల్యే శిల్పాతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. తమ చెప్పుచేతల్లో ఉన్నవారికే శిల్పా కుటుంబం పదవులు ఇస్తోందని బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. దీంతో నంద్యాల వైసీపీలో వర్గపోరు పీక్స్‌కు చేరుకుంటోంది. ఇప్పటికే వైసీపీలో రిపేర్లు మొదలు పెట్టిన పార్టీ పెద్దల జాబితాలో నంద్యాల ఉందో లేదో కానీ.. ఇక్కడి వర్గపోరుపై సీరియస్‌గా ఫోకస్ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాయి పార్టీ వర్గాలు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## వివాదాల..బాలినేని



ఒంగోలు, ఆగస్టు 25, బాలినేని శ్రీనివాసరెడ్డి. ఇటీవల ఆయనేం మాట్లాడినా సంచలనంగా మారుతోంది. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. రెండుసార్లు మంత్రిగా చేసి?న ఆయనకు.. ఈ ఇరువై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నడూ లేనంతగా వివాదాలు వెంటాడుతున్నాయి. వైఎస్ ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి వచ్చిన బాలినేని.. ఆయనకు బంధువు కూడా. గతంలో బాలినేని మాట పెద్దగా వినిపించేది కాదు. ఇప్పుడు మాత్రం ఒక వివాదం నుంచి బయటకు వచ్చేలోపు ఇంకో వివాదం ముసురుతోంది. వాటికి వివరణలు ఇచ్చుకోవడానికే సమయం కేటాయించాల్సి వస్తోందని బాలినేని శిబిరం ఆందోళన చెందుతోందట.ప్రతిపక్ష పార్టీతోపాటు స్వపక్షంలోని అసమ్మతి వాదులకు బాలినేనే టార్గెట్ అవుతున్నారు. అనుచరుల వల్ల కొన్ని చిక్కులు వస్తే.. కొన్ని సార్లు ఆయన మాటలే రివర్స్ కొడుతున్నాయి. వైసీపీ కేబినెట్ పునర్‌వ్యవస్థీకరణలో వందశాతం మార్పులు ఉంటాయని ముందుగా బాంబు పేల్చింది ఆయనే. చికోటి ప్రవీణ్ వ్యవహారంలో బాలినేని పేరు మార్మోగింది. దాంతో తాను క్యాసినోకు వెళ్తానని.. స్నేహితులతో పేకాట ఆడతానని సూటిగా సుత్తిలేకుండా చెప్పేశారు. అయితే ఈ మధ్య తనతోపాటు తన కుమారుడు ప్రణీత్‌రెడ్డిని కూడా రాజకీయంగా టార్గెట్ చేయడంపై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు బాలినేని. సొంత పార్టీ వాళ్లే తనపై కుట్ర చేస్తున్నారని.. తనదైన శైలిలో వార్నింగ్ ఇచ్చారు మాజీ మంత్రి.తాజాగా ఒంగోలులో బార్ లైసెన్సుల అంశంలో బాలినేనితోపాటు ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి చక్రం తిప్పారని ఆరోపణలు వచ్చాయి. ఒంగోలు నగరంలోని 15 బార్లకు పోటీదారులు లేకపోవడం.. తక్కువ ప్రైస్‌కే టెండర్లు వేయడం వెనక వారి పాత్ర ఉందని జనసేన ఆరోపణలు చేసింది. దీంతో మళ్లీ ఫైర్ అయ్యారు మాజీ మంత్రి. రాజకీయంగా తనను ఎదుర్కోలేకే.. ప్రణీత్‌రెడ్డిని రోడ్డుపైకి లాగుతున్నారని మండిపడ్డారు. ఈ అంశంపై పవన్ కల్యాణ్ స్వయంగా విచారణ చేసుకోవచ్చని సవాల్ విసిరారు బాలినేని. ఇక్కడితో ఆగకుండా ఒంగోలులో బార్ లైసెన్సులు రద్దు చేయాలని నేరుగా సీఎంకే చెబుతానన్నారు. దాంతో బార్ లైసెన్సు పొందిన సిండికేట్ మెంబర్లకు టెన్షన్ మొదలైందట. లిక్కర్ సిండికేట్‌లో వైసీపీ, టీడీపీ నేతలు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. లైసెన్సుల సమస్యను లౌక్యంగా పరిష్కరించారని వ్యాపారులు సంబర పడుతున్నారు. కానీ.. జనసేన నేతల ఆరోపణలు.. దానికి బాలినేని కౌంటర్ చూశాక సీన్ మారిపోయిందట. సిండికేట్ తీరుపై బాలినేని సైతం గుర్రుగా ఉన్నట్టు సమాచారం. అవసరమైతే మరోసారి బార్ల లైసెన్సులకు టెండర్ల పిలిచేలా బాలినేని అడుగులు ఉన్నట్టు అనుమానిస్తున్నారు వ్యాపారులు. ఆయన్ని ఎలా బుజ్జగించాలో.. ఏ విధంగా సర్దిచెప్పాలో వ్యాపారులకు అర్థం కావడం లేదట. మొత్తం మీద వరస వివాదాలు.. విమర్శలు బాలినేనిని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయని టాక్. వైరిపక్షానికి స్వయంగా ఆయనే వార్నింగ్ ఇచ్చినా పరిస్థితిలో మార్పు రావడం లేదనే వాదన ఉంది. అందుకే మాజీ మంత్రిని రాజకీయంగా టార్గెట్ చేస్తోంది ఎవరు? దానివల్ల వారికి వచ్చే లాభం ఏంటి అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మరి.. బాలినేని ఎప్పటిలా రెండు రోజుల తర్వాత కూల్ అవుతారో.. లేక తెగేవరకు సమస్యను ముందుకు తీసుకెళ్తారో చూడాలి.

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద పరవాహం

శ్రీశైలం ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్ట్ లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. అధికారులు శ్రీశైలం ప్రాజెక్ట్ 3 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 1.25 లక్షల క్యూసెక్కులుగా నమోదయింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 884.50 అడుగులు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటినిల్వ 215.8070 టీఎంసీలుగా ఉండగా, ప్రస్తుతం 212.9198 టీఎంసీలు. శ్రీశైలం కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది

## 19 వేలకు పులస చేప



రాజమండ్రి, ఆగస్టు 25, సీ ఫుడ్ లవర్స్ నోరు ఊరేలా ఎదరు చూసేది పులస కోసమే. ఆస్తులు అమ్ముకొనైనా పులస చేప కూర తినాలన్నది ఓ మాట. జీవితంలో ఒక్కసారైనా పులస చేప కూర తినాల్సిందే అంటారు గోదావరి జిల్లాల ప్రజలు. అందుకే వర్షాకాలంతో పాటు.. పులస కోసం వారంతా ఎదురు చూస్తారు. వారి చూపులు ఫలించాయి. సాధారణంగా ఉభయగోదావరి జిల్లాల్లో మాత్రమే దొరికే చేప పులస. అత్యంత ఖరీదైన చెపగా ఇప్పటికే దేశ వ్యాప్తంగా ఈ పులస గుర్తింపు తెచ్చుకుంది. ఈ చేపకోసం ఏడాది పొడవునా జిల్లావాసులు ఎదురుచూస్తారంటే అతిశయోక్తి కాదు. అందుకే పుస్తెలమ్మి అయిన సరే పులస తినాలి అన్న సామెత వచ్చింది. ఎందుకంటే పులస కూర అంత రుచిగా ఉంటుంది. అందుకే పులస అంటే అంత మోజు. మసాలా దట్టించి మాంచి రుచిగా వండితే ఆ ఘుమఘుమలకి నోరూరిపోవడం ఖాయం. చేపల కూర వాసన చెప్పకపోయినా తెలుస్తుంది. అందుకే ఈ పులస మార్కెట్ లోకి వచ్చిందంటే చాలు.. నాన్ వెజ్ ప్రియులు కొనడానికి భారీ సంఖ్యలో మార్కెట్ కు చేరుకుంటారు. అంతగా డిమాండ్ ఉంటుంది ఈ చేపకు. ధర కూడా డిమాండ్ ను బట్టి వేల రూపాయలు పలుకుతుంది.సాధారణంగా భారీ వర్షాలు పడే సమయంలో.. వరదల సమయంలో ఈ పులసలు భారీగా దొరుకుతుంటాయి. అయితే ఈ సారి వాటి జాడ లేకపోవడంతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఈ పులస కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ ఏడాదికి పులసను మరిచిపోవాలా అనుకుంటున్న సమయంలో గోదావరి వరద ఉధృతి తగ్గడంతో తూర్పుగోదావరి జిల్లా యానాం చేపల మార్కెట్ లో పులస చేప సందడి చేసింది. భైరవపాలెంకు చెందిన వ్యక్తి పులసకు వేలంపాట నిర్వహించారు. సుమారు 2 కిలోల బరువున్న తాజా పులస చేపను పార్వతి అనే మహిళ భారీ ధరకు కొనుగోలు చేసింది. పులసను వేలం పాటలో 19 వేల రూపాయలకు కొనుగోలు చేసింది పార్వతి. ప్రస్తుత సీజన్ లో పులసల అమ్మకం మొదలయ్యాక ఇదే అధిక ధరని స్థానికులు చెబుతున్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని అంతర్వేది, భైరవపాలెం, నరసాపురంలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. గోదావరి జలాలు సముద్రంలో కలిసే ఈ రెండు పాయల దగ్గర పులసలు ఎక్కువగా దొరుకుతాయని స్థానికులు చెబుతున్నారు. ఎక్కడో ఆస్ట్రేలియాలో పుట్టి.. న్యూజిలాండ్ .. టాంజినీయా దేశాలను దాటుకుని.. హిందూమహాసముద్రంలో ప్రయాణించి అక్కడనుంచి బంగాళాఖాతానికి చేరుకుటుంది పులస. ఎప్పుడైతే ఎగువన వర్షాలకు గోదావరిలోకి ఎర్ర నీరు వస్తుందో ఆ శ్రేష్టమైన మంచి నీటిని త్రాగడానికి గోదావరి సముద్రం కలిసే అంతర్వేదిలో ఇవి ఎదురీది గోదావరిలోకి చేరుకుంటాయి. ఈ సీజన్‌లో ఇంత ధర పలకడం ఇదే మొదటిసారి అని స్థానికులు చెబుతున్నారు. భైరవపాలెం మొగ వద్ద ఇసుక మేటల వల్ల సముంద్రంలో నుంచి గౌతమి పాయలోకి పులసలు తక్కువగా వస్తున్నాయని మత్స్యకారులు చెబుతున్నారు.

## వ్యూహాలు ప్రతి వ్యూహాలతో పార్టీల దూకుడు

అనంతపురం, ఆగస్టు 25, ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలు హాట్ హాట్ గా సాగుతున్నాయి. అన్ని పార్టీలు వ్యూహాలు ప్రతి వ్యూహాలతో దూకుడుగా ముందుకు వెళ్తున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ వ్యూహాల్లో కాస్త ముందే ఉంటోంది. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే గెలుపు గుర్రాల ఎంపికలో కసరత్తు మొదలెట్టారు. ఇందులో భాగంగా కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఫైనల్ చేస్తున్నారు. అదే క్రమంలో నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పై పోటీ చేసే అభ్యర్థిని ఫిక్స్ చేసినట్టు తెలుస్తోంది. అయితే హిందూపురం అంటే టీడీపీకి అడ్డగా చెప్పొచ్చు.. పార్టీ ఆవిర్భావం నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం నియోజకవర్గం ఆ పార్టీకి కంచుకోటలా మారింది. 1983 తర్వాత ఇంతవరకు ఏ పార్టీ జెండా రెపరెపలాడడం లేదు. 1985, 1989, 1994 లో జరిగిన ఎన్నికల్లో పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఇక్కడి నుంచే పోటీచేసి విజయం సాధించారు. ఆయన మరణం తర్వాత 1996లో జరిగిన ఉప ఎన్నికల్లో తనయుడు హరికృష్ణ పోటీచేసి గెలుపొందారు. 1999 నుంచి జరుగుతున్న ఎన్నికల్లో ఇతర వ్యక్తులు పోటీచేసి విజయం సాధిస్తూ వచ్చారు.ఇక 2014 నుంచి బాలయ్య శకం మొదలైంది. మొదట 2014 ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. తరువాత వైసీపీ సునామీ.. జగన్ ప్రభంజనం మధ్ కూడా 2019 ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ వరుసగా పోటీచేసి ఘనవిజయం సాధించారు. 2024లో కూడా గెలిచి హ్యాట్రిక్ సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తారు. అయితే బాలయ్య హ్యాట్రిక్ కు ఈ సారి చెక్ పెట్టాలని వైసీపీ అధినేత వ్యూహాలు రచిస్తున్నారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో వైసీపీ జయకేతనం ఎగరవేయడంతో.. అదే జోరు వచ్చే ఎన్నికల్లోనూ కొనసాగించాలని ఎత్తులు వేస్తున్నారు.ఇటీవల ఎంపీ మాధవ్ వీడియో వ్యవహారంతో.. రాజకీయ సమీకరణాలు మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. మాధవ్ ను పత్తికొండ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి బరిలోకి దింపే అవకాశాలు అధికంగా ఉన్నాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే బాలకృష్ణపై ధీటైన అభ్యర్థి కోసం అన్వేషిస్తున్న వైసీపీకి మహిళా అభ్యర్థి అయితే విజయావకాశాలుంటాయనే అంచనా వేస్తుంది. ఇందులో భాగంగా కల్యాణ దుర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్ పై బాధ్యత పెట్టబోతున్నట్టు సమాచారం. హిందూపురం నియోజకవర్గం నుంచి 1955లో జరిగిన ఎన్నికలు మినహా ఇంతవరకు ప్రధాన పార్టీల తరపున మహిళలు పోటీచేయలేదు. అందుకే ఈసారి ఎన్నికల్లో మహిళ పోటీచేస్తే వారి ఓట్లన్నీ పడే అవకాశం ఉందని, అలాగే బాలకృష్ణ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటంలేదని.. ఆయనపై ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకోవాలని వైసీపీ భావిస్తోంది. అందుకే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం నుంచి బాలకృష్ణ మీద దాదాపుగా ఉషాశ్రీచరణ్ పోటీచేయడం ఖాయమేనని వైసీపీ వర్గాలు వెల్లడించాయి.

# వైసీపీలో ఇంచార్జ్‌ల లొల్లి

విజయవాడ ఆగస్టు 25,రాష్ట్రంలో రాజకీయపరిస్థితులు ఊహించని విధంగా వేగంగా మారిపోతున్నాయి. సీఎం జగన్ ఏ క్షణం ఎలాంటి నిర్ణయంతో భయపెడతారోనన్న భీతి వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లోనూ ఉంది. పథకాల అమలు, పాలనా పర నిర్ణయాల మీద ప్రజలవద్దకు పాలన అనే అంశాల గురించి ప్రజల నుంచి స్పందన కోరి ఇప్పటికే వైసీపీ తీవ్రవ్యతిరేకతను గ్రహించింది. గడప గడపకు పేరుతో మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజ ల్లోకి తరిమి సాధించింది కేవలం అవమానాల భారమే. ఈ తరుణంలో వైసీపీ అదనపు ఇన్‌ఛార్జ్‌ల నియా మకం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటికే గుంటూరుజిల్లా తాటి కొండ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాదును నియమించడంతో ఎమ్మెల్యే శ్రీదేవి అగ్గిలం పై గుగ్గిలమవు తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంకా మరికొన్ని నియోజకవర్గాల్లో అదనపు ఇన్?చార్జ్ లను నియమించడం, మార్పులు చేయడం పై వైసీపీ అధిష్టానం కసరత్తు చేస్తోంది. దీంతో ఎవరి సీటుకు ముప్పు వాటిల్లుతుందోనన్న ఆందోళన ఆయా నియోజకర్గాల ఎమ్మెల్యేలు, ఇన్?చార్జ్‌ల్లో నెలకొందిఇప్పటిదాకా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో తలమునకలవుతున్న ఎమ్మెల్యేలు, ఇన్?చార్జ్‌లను మార్చడం వల్ల ప్రయోజనం ఉంటుందని సీఎం జగన్? భావిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులపై ప్రజల్లో వ్యతిరేకత ఉంటే మార్పులతో కొంత ప్రయోజనం ఉండొచ్చు. అసలు ప్రభుత్వం పైనే వ్యతిరేకత ఉంటే ఈ మార్పులు మరింత నష్టానికి దారి తీసే అవకాశముంది. ఈపాటికే ఎన్నికల మూడ్?లోకి వెళ్లిన వైసీపీ నేతల్లో మార్పులపై గుబులు రేగుతోంది.సీఎం వైఎస్? జగన్? మొత్తం 175 నియోజకవర్గాల్లో అనేక సర్వేలు చేయించారు. ఐ ప్యాక్? టీంతోపాటు ఢిల్లీకి చెందిన మరో సంస్థతోనూ ఈ సర్వేలు నిర్వహించినట్లు సమాచారం. వాళ్లు ఇచ్చిన నివేదికలను బట్టి మొత్తం 58 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మార్పులు ఉండొచ్చని ఆ పార్టీ వర్గాల నుంచి వినిపిస్తోంది. అలాగే 12 మంది ఎంపీలను కూడా మార్చే అవకాశముంది. కొందర్ని ఎమ్మెల్యేలుగా పోటీకి దింపడం.. కొందరు ఎమ్మెల్యేలను ఎంపీలుగా పోటీ చేయించవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం సర్వే సంస్థలు ఇచ్చిన నివేదికల ప్రకారం అదనపు ఇన్?చార్జ్‌లను నియమించే ప్రక్రియ కొనసాగుతోంది.58 నియోజకవర్గాలు ఏవంటే.. గుంటూరు జిల్లాలో తెనాలి, మంగళగిరి, పొన్నూరు, తాటికొండ ఉన్నాయి. బాపట్ల జిల్లాలో బాపట్లతోపాటు వేమూరు, సంతనూతలపాడు, పర్చూరు ఉన్నాయి. పల్నాడు జిల్లాలో సత్తెనపల్లి, చిలకలూరిపేట, ప్రకాశం జిల్లాలో కొండపి, మార్కాపురం, యర్రగొండపాలెం, నెల్లూరు జిల్లాలో కావలి, ఉదయగిరి, కోవూరు, కందుకూరు, తిరుపతి జిల్లాలో వెంకటగిరి, గూడూరు, శ్రీకాళహస్తి నియో జకవర్గాలున్నట్లు సమాచారం.ఇంకా ఉత్తరాంధ్ర నుంచి కృష్ణాజిల్లా వరకు చూస్తే ఎచ్చెర్ల, కురుపాం, పాతపట్నం, టెక్కలి, ఇచ్చాపురం, బొబ్బిలి, ఎస్? కోట, గజపతినగరం, వైజాగ్ ఈస్ట్?, వైజాగ్? సౌత్?, పాయకరావుపేట, నర్సీ పట్నం, అరకు, గాజు వాక, పిఠాపురం, పాడేరు, జగ్గంపేట, ప్రత్తిపాడు, రాజమండ్రి అర్బన్?, రూరల్?, కాకి నాడ రూరల్?, రంపచోడవరం, పాలకొల్లు, ఉంగుటూరు, ఏలూరు, పెనమలూరు, విజయవాడ వెస్ట్?; మైలవరం, కైకలూరు, అవని గడ్డ ఉన్నాయి.రాయలసీమలో పూతలపట్టు, పలమనేరు, శింగనమలై, పత్తికొండ, హిందూపురం, పుటపర్తి, అనంత పురం, కల్యాణదుర్గం, నందికొట్కూరు, మైదుకూరు నియోజకవర్గాలున్నాయి. 12 ఎంపీ నియోజవర్గాల్లోని పార్టీ ఎంపీలు, ఇన్?చార్జ్‌లను కూడా మార్చనున్నట్లు తెలుస్తోంది. అందులో హిందూపురం, అనంత పురం, నెల్లూరు, బాపట్ల, విజయవాడ, ఏలూరు, నర్సాపురం, అమలాపురం, అనకాపల్లి, విశాఖ, విజయ నగరం, శ్రీకాకుళం ఉన్నాయి

# నేతన్నల జీవితాల్లో వెలుగులు



కడప "వైఎస్ఆర్ నేతన్న నేస్తం" ద్వారా రాష్ట్ర ప్రభుత్వం.. నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపడం.. గర్వించదగ్గ విషయమని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుప్రశంసించారు.గురువారంరాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృష్ణా జిల్లా పెడన బహిరంగ సభ నుంచి.. కంప్యూటర్ బటన్ నొక్కి "వైఎస్ఆర్ నేతన్న నేస్తం" నాలుగవ విడత లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలునుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు.. కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్

## జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

రెడ్డి, జేసీ సాయికాంత్ వర్మ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ముగిసిన అనంతరం.. స్థానిక విసి హాలులో 4వ ఏడాది "వైఎస్ఆర్ నేతన్న నేస్తం" పథకం ద్వారా జిల్లాలోని 8,545 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.20,50,80,000ల మెగా చెక్కును.. జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, జేసీ సాయికాంత్ వర్మ లు లబ్దిదారులకు అందజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ప్రస్తుతం "వైఎస్ఆర్ నేతన్న నేస్తం" పథకం ద్వారా జిల్లాలో 8,545 మంది లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.24 వేలు చొప్పున రూ.20.50 కోట్లు అందడం ఆనందదాయకమైన విషయం అన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ఏ ఒక్క నిరుపేద కూడా.. సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనేదే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ఆ దిశగా ముఖ్యమంత్రి అన్ని రకాల సంక్షేమ పథకాలను నిరంతరాయంగా కొనసాగిస్తూ వస్తున్నారన్నారు. ఏవైనా కొన్ని కారణాల వల్ల "వైఎస్ఆర్ నేతన్న నేస్తం" ద్వారా ప్రస్తుతం లబ్ధిపొందలేక పోయిన వారు స్థానిక సచివాలయాల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హత ఉండీ లబ్ధి చేకూరడంలో ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత శాఖ జిల్లా అధికారులను, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబరు : 1902 కు కాల్ చేసి తెలుపవచ్చన్నారు. అనంతరం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి, మాట్లాడుతూ.. కరోనా కష్ట కాలంలో ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేతన్నలకు.. 'వైఎస్సార్ నేతన్న నేస్తం' పథకం ద్వారా.. 1, 2, 3వ విడతల్లో.. నిరాటంకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది కూడా 4వ విడత ప్రభుత్వ సాయాన్ని అందుకున్న నేతన్నలందరికీ అభినందనలు తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయన చేసిన సుదీర్ఘ పాదయాత్రలో అన్ని రకాల ప్రజల సమస్యలను.. నేను చూశాను, నేను విన్నాను, నేను వున్నాను.. అని చెప్పిన మాట ప్రకారం.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సంవత్సర కాలంలోనే.. 95% పైగా హామీలను నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

# పెళ్లి ఇష్టం లేక ప్రియుడితో వెళ్లిన యువతి..

## విజయవాడ వైపు వెళ్తుండగా ఊహించని ప్రమాదం

## ప్రియుడు మృతి?ప్రియురాలికి తీవ్ర గాయాలు



విజయవాడ కృష్ణా జిల్లా వీరవల్లి వద్ద ఓ ప్రేమ జంట బైక్ ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ప్రియుడు దుర్మరణం చెందగా, ప్రియురాలి పరిస్థితి విషమంగా ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరానికి చెందిన సారపు పోతురాజు (22), గుంటూరు జిల్లా తెనాలికి చెందిన ఓ యువతి ద్విచక్ర వాహనంపై విజయవాడ వైపు వెళుతున్నారు. ఈ సమయంలో వీరవల్లి ఆర్పీహెచ్ కాలనీ దాటుతుండగా.. జాతీయ రహదారి వంతెన రిటెయినింగ్ గోడను ఢీకొట్టారు. ఈ ఘటనలో పోతురాజు వాహనంపై నుంచి ఎగిరి సర్వీసు రహదారిపై పడ్డాడు. తలకు తీవ్ర గాయమైంది. బాగా రక్తస్రావం కావడంతో పోతురాజు అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన యువతిని అత్యవసర వాహనంలో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. యువతికి పెద్దలుకుదిర్చిన వివాహం ఇష్టం లేక ప్రేమించిన పోతురాజు వెళ్లిపోతుండగా ఈ ఘటన జరిగినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేబ్రోలు సమీపంలోని ఓ స్పిన్నింగు మిల్లులో సారపు పోతురాజు పనిచేస్తున్నాడు. ఈ సమయంలో యువతితో పరిచయం ఏర్పడి, అదికాస్త ప్రేమకు దారి తీసింది. అయితే యువతి కుటుంబ సభ్యులు ఈ నెల 18న ఆమెకు వేరే వ్యక్తితో వివాహం చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ఆమె ఇంట్లోంచి వచ్చేసింది. దీనిపై తెనాలి రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదైంది. బహుశా వీరిద్దరూ రంపచోడవరం వెళ్లి.. వివాహం చేసుకుని తిరిగి తెనాలికి బయలుదేరారా? లేకుంటే వివాహం చేసుకునేందుకు వెళ్తున్నారా..? లేక యువతి పెద్దల్ని ఒప్పించేందుకు బయలుదేరి, ప్రమాదానికి గురై ఉంటారా..? అన్న విషయాలపై పోలీసులు ఆరాతీస్తున్నారు

# కిల్లి కృపారాణి టార్గెట్ అదేనా

శ్రీకాకుళం, ఆగస్టు 25, కృపారాణి వైసీపీలో చేరిన తర్వాత ఎలాంటి పదవులు పొందలేదు. తనకు రాజ్యసభ పదవి వస్తుందని ఆశించినా అడియాసగానే మారింది. కొంతకాలం క్రితం భర్తీ చేసిన నాలుగు రాజ్యసభ స్థానాల్లో ఖచ్చితంగా కిల్లి కృపారాణికి పదవి దక్కుతుందని అందరూ భావించారు. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ జగన్ కిల్లిని పక్కన పెట్టారు. అందుకు ప్రత్యేక కారణాలున్నాయంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కింజారపు కుటుంబాన్ని ఢీకొట్టేందుకు కిల్లి కృపారాణిని జగన్ వినియోగిస్తారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. అందుకే ఆమెకు ఇప్పటి వరకూ ఎలాంటి పదవులు ఇవ్వకుండా దూరంగా పెట్టారన్నది ఆమె సన్నిహితులు కూడా అంగీకరిస్తున్నారు. కిల్లి కృపారాణి 2019 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆమె నేరుగా వైసీపీలో చేరారు. శ్రీకాకుళం జిల్లాలో బలమైన కళింగ సామాజికవర్గానికి చెందిన నేతగా, మాజీ కేంద్ర మంత్రిగా, వైద్యురాలిగా మంచిపేరే ఉంది. దీంతో పార్టీలో చేరినా జగన్ 2019 ఎన్నికల్లో శ్రీకాకుళం ఎంపీ టిక్కెట్ ఇవ్వలేదు. దువ్వాడ శ్రీనివాస్ కు ఇచ్చారు. దువ్వాడ కూడా కింజారపు రామ్మోహన్ నాయుడును ఓడించలేకపోయారు. కింజారపు కుటుంబం శ్రీకాకుళం పార్లమెంటు స్థానంపై పట్టు ఉంది. 1996 నుంచి 2009 వరకూ ఎర్రనాయుడు ఎంపీగా ఉన్నారు. ఎర్రన్నాయుడు ఆకస్మిక మరణంతో ఆయన తనయుడు రామ్మోహన్ నాయుడు టీడీపీ అభ్యర్థి అయి వరసగా రెండుసార్లు శ్రీకాకుళం ఎంపీగా గెలుపొందారు. కింజారపు కుటుంబాన్ని దెబ్బకొట్టాలంటే కిల్లి కృపారాణి వల్లనే సాధ్యమవుతుందని జగన్ లెక్కలు వేస్తున్నారు. 2009 ఎన్నికల్లో కిల్లి కృపారాణి ఎర్రన్నాయుడును ఓడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆమె కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కిల్లి కృపారాణి 2014లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. మూడో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత వైసీపీలో చేరారు. జగన్ ఆమెకు ప్రాధాన్యత ఇస్తారని అందరూ భావించారు. కానీ బీసీ కోటా కింద కూడా ఆమెకు ఇప్పటి వరకూ ఎటువంటి పదవులు లభించలేదు.

# చంద్రగిరిలో..1 లక్ష 24 వేల మట్టి వినాయక విగ్రహాలు

## ప్రతి ఇంటికి ఉచిత పంపిణీకి సన్నద్ధం

## 2,500 టన్నుల బంకమట్టి వినియోగం..

## 90 ట్రిప్పర్లతో తరలింపు..

## 25 ప్రదేశాల్లో.. 30 రోజులుగా..X విగ్రహాల తయారీలో..

## 700 మంది కుమ్మరి కార్మికులు

## చంద్రగిరి నియోజకవర్గంలో పర్యావరణ హితమే లక్ష్యం

## చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వెల్లడి



తిరుపతి అర్బన్ పర్యావరణ హితమే లక్ష్యంగా.. ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 1 లక్ష 24 వేల బంక మట్టి విగ్రహాల తయారీకి శ్రీకారం చుట్టారు. దేశంలో, రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో పంపిణీ చేయలేని విధంగా చంద్రగిరి నియోజకవర్గంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చర్యలు ముమ్మరం చేశారు. గడిచిన పది సంవత్సరాలుగా చెవిరెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్నారు. గురువారం తిరుచానూరు మార్కెట్ యార్డ్ లో 1లక్ష 24 వేల బంక మట్టి విగ్రహాల తయారీని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం విగ్రహాల తయారీకి అవసరమైన బంకమట్టి మిశ్రమాన్ని కలపడంలో కుమ్మరి కార్మికులతో కలిసి పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడారు.. కాలక్రమేణ పాత సంప్రదాయాలు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. పెద్దల సూచనల మేరకు చంద్రగిరి నియోజకవర్గంలో.. ప్రతి ఏటా, ప్రతి ఇంటికి బంక మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను పంపిణీతో పాటు పూజించేలా ప్రోత్సహించటం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది మరింత పెద్ద ఎత్తున ఒక లక్ష 24 వేల మట్టి విగ్రహాలు తయారీకి శ్రీకారం చుట్టామన్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని 25 ప్రదేశాలలో.. 7 వందల మంది కుమ్మరి కార్మికులు గడిచిన 25 రోజులుగా బంకమట్టి విగ్రహాల తయారీలో నిమగ్నమయ్యారు. ఈ బొమ్మల తయారీకి సుమారు 2,500 టన్నుల బంకమట్టి 90 ట్రిప్పర్లతో తెప్పించమన్నారు. అంతే కాకుండా ప్రజలకు గణనాథుని పూజించే విధానం బుక్లెట్ ను రూపొందించినట్లు పేర్కొన్నారు. మట్టి వినాయక విగ్రహాలతో పాటు పూజా విధాన బుక్లెట్ ను అందించనున్నట్లు తెలియజేశారు. ఈ మట్టి వినాయక విగ్రహాలను ఇంటింటికి పంపిణీ చేయడంలో 2 వేల మంది వాలంటీర్లు భాగస్వామ్యులు కానున్నట్లు వివరించారు. ఈ గొప్ప కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పర్యావరణాన్ని కాలుష్యం నుంచి కాపాడేందుకు మట్టి విగ్రహాలు దోహదం చేస్తాయన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పెరిగిపోయి.. కాలుష్యం పెరిగిపోతుందన్నారు. కాలుష్య నియంత్రణ కు శాసన సభ్యుడిగా నా వంతు బాధ్యతను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.

# నిరుద్యోగులకు న్యాయం చేయాలి

అమరావతి రాష్ట్రంలో 40 లక్షల మంది ఏపీ నిరుద్యోగుల సమస్యలపై సిఎం జగన్ స్పందించాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హేమంత కుమార్ కోరారు.ఉద్యోగులకు రెండు సంవత్సరాల ఉద్యోగ విరమణ వయసు పెంచడంతో ఇప్పటికే ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని చెప్పారు.పాదయాత్ర హామీలను నమ్మి మీకు ఓటు వేసి గెలిపిస్తే ఆటో వాలాలకు ఇచ్చిన గౌరవం కూడా దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగ వార్షిక క్యాలెండర్ తక్షణమే విడుదల చేయాలని,ఏపీపీఎస్సీ అన్ని ఉద్యోగాలకు ప్రధాన పరీక్షకు ఒక ఉద్యోగానికి 50 మందిని ఎంపిక చేయాలని కోరారు.ఇచ్చిన హామీ మేరకూ 23 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.గ్రూప్ వన్ లో డీఎస్పీ ఉద్యోగానికి 28 ఏళ్లకు గాను 33కి వయోపరిమితిని పెంచి తక్షణమే ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# బీచ్ లోని ఆక్రమణలు తొలగించాలి

విశాఖపట్నం విశాఖ నగర ప్రజల నుండి వసూలు చేస్తున్న పన్నులతో పార్లే సంస్థకు ప్రచారం చేయడం సిగ్గుచేటని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మండిపడ్డారు.బీచ్ క్లీన్ బాధ్యతలు పార్లే సంస్థకు అప్పగించడానికి ఒప్పందం చేసుకుంటూ కోట్ల రూపాయలు వెచ్చించి బీచ్ క్లీన్ చేసి ఇవ్వడం విడ్డురంగా ఉందన్నారు. బీచ్ లోని ఆక్రమణలు తొలిగించాలని కోరుతూ జీవీఎంసీ మేయర్, కమిషనర్ కు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మూర్తి యాదవ్ మాట్లాడుతూ బీచ్ క్లీన్ మెగా డ్రైవ్ పేరుతో విశాఖ నగరంలోని ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి వరకు ఉన్న బీచ్ రోడ్ లో చెత్తను వ్యర్థాలను తొలగించేందుకు 25 వేల మందితో భారీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కానీ బీచ్ ప్రకృతి అందాలను పరిరక్షించడంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని చెప్పారు.రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ తీరంలో పెద్ద ఎత్తున సిఆర్ జెడ్ ఉల్లంఘనలు జరిగాయన్నాయని ఆరోపించారు.ప్రభుత్వం వీటిపై దృష్టి సారించకుండా కేవలం ప్రచారం కోసం అవార్డు ల కోసం ఉత్తుత్తి చెత్త సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం చివరికి అపహాస్యంగా మిగిలిపోతుందని చెప్పారు.

# కుప్పంలో బరితెగించిన వైకాపా నేతలు

విశాఖపట్నం కుప్పం లో వైసీపీ నాయకులు బరితెగించి చంద్రబాబు పర్యటనలో టీడీపీ నాయకులు పై దాడి చేశారని టీడీపీ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ ధ్వజమెత్తారు.పేదలకు అన్నం పెట్టే అన్న కేంటీన్ ను ధ్వంసం చేశారని,పోలీసులు ముందే ఇటువంటి చర్యలకు పాల్పడడం దారుణమని అన్నారు.చంద్రబాబు కుప్పంలో పర్యటనకు అడ్డం కలిగించాలని,వెళ్లే రహదారులలో వైసీపీ నాయకులు జెండాలు కట్టి మరీ నినాదాలు చేశారని మండిపడ్డారు.రాష్ట్రం లో కొంతమంది పోలీసులు వైసీపీ కార్యకర్తలు లా వ్యవరిస్తున్నారని,తండ్రి పదవిని అడ్డపెట్టుకొని కోట్లు దోచుకున్న వ్యక్తి సీఎం జగన్ అని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు పోతుందో అని ప్రజలు ఎదురుచూస్తున్నారని,గడప గడప కు మన ప్రభుత్వం పేరుతో ప్రజలలోకి వెళ్తున్న వైసీపీ ప్రజాప్రతినిధులకు ప్రజలు నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని అన్నారు.కుప్పంలో టీడీపీ నాయకులు పై దాడి చేసిన వైసీపీ నాయకులు పై డిజిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇంద్రకీలాద్రిలో ఎంపి అరవింద్

విజయవాడఇంద్రకీలాద్రిలోని కనకదుర్గమ్మను నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ గురువారం దర్శించుకున్నారు. పుట్టిన రోజు సందర్భంగా సతీసమేతంగా అయన ఇంద్రకీలాద్రి కి వచ్చారు. ఎంపికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు అరవింద్ దంపతులకు వేద ఆశీర్వచనం, ప్రసాదం అందచేసారు.

# నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్ది ఆత్మహత్య

ఏలూరుఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీ లో ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న కృష్ణాజిల్లా కోడూరు కు చెందిన గంజల మణికంఠ ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. టౌన్ స్టేషన్ ఎస్ఐ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఐటీ విద్యార్థి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# వైకుంఠ రథం ప్రారంభించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని సింగరేణి సిఎస్ఆర్ నిధుల నుండి 10 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన నూతన వైకుంఠ రథం ను మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు గురువారం కన్నాల గ్రామంలో ప్రారంభించారు. మంథని మండలంలోని కన్నాల గ్రామానికి సింగరేణి సిఎస్ఆర్ నిధుల నుండి కొనుగోలు చేసిన వైకుంఠ రథం, డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ను శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ రథం ఎవరికి ఉపయోగా పడకూడదని అందరూ ఆ భగవంతుని కృపతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందురాల మంగ, నాయకుడు చిందురాల దామోదర్ రెడ్డి, రైతు నాయకుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు కావటి భూమయ్య, రాజయ్య, పుల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి మూల సరోజన, మంథని కౌన్సిలర్లు పెండ్రు రమా, హనుమంతరావు, నాయకులు తోకల మల్లేష్, రమేష్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు సురేందర్ రెడ్డి లతోపాటు గ్రామస్తులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ పార్కును అందంగా తీర్చిదిద్దుతాం

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

కడప ఆహ్లాదాన్ని పెంపొందించేలా రాజీవ్ పార్కును తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖామంత్రి అంజాద్ బాషా,నగర మేయర్ సురేష్ బాబు సంయుక్తంగా అన్నారు. బుధవారం స్థానిక నగరంలోని 20వ డివిజన్ ఏ.పీ.హెచ్. బి కాలనీ లోని రాజీవ్ పార్క్ ను పలు రకాల మౌలిక వసతులతో అభివృద్ధి చేసేందుకు కడప నగర మేయర్ సురేష్ బాబు తో కలిసి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా భూమి పూజ చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కడప నగరాభివృద్ధి లో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో రాజీవ్ పార్కులో రూ.58.79 లక్షల వ్యయంతో అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.నగర వాసులు ఆహ్లాదకరంగా గడపడానికి ఈ పార్క్ నందు ఓపెన్ ఎయిర్ థియేటర్,కొలను,పాదాచారుల కోసం వాకింగ్ ట్రాక్,లాంప్ పోస్ట్,ఎత్తైన లైటింగ్ స్తంభాలు, ఓపెన్ జిమ్,చిల్డ్రన్ ఆట స్థలం,ఎన్నో రకాల మొక్కలు వంటి మౌళిక వసతులతో ప్రత్యేక శ్రద్ధ తీసికొని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో స్థాపించిన పార్క్ లకు నేడు అన్ని విధాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేసుకోవడం నా అదృష్టం గా భావిస్తున్నానన్నారు. నగర ప్రజలు సాయంత్రం పూట సేదతీరడానికి ఈ పార్కులుఎంతోఉపయోగపడతాయన్నారు.ఈ రోజు రాజీవ్ పార్క్ లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.రానున్న రోజుల్లో కడప జిల్లా అభివృద్ధి లో ప్రత్యేక స్థానాన్ని నిలుపుకోగలదని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మాసీమ బాబు, అఫ్జల్ ఖాన్, స్థానిక కార్పొరేటర్ శ్రీ రంజన్ రెడ్డి,ఇతర కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ సిబ్బంది,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# దేవనబండలో డెంగీ కేసు నమోదు

పత్తికొండ మండలంలోని దేవనబండ గ్రామంలో తొమ్మిదేళ్ల సాత్విక్ అనే బాలుడికిడెంగీ సోకడంతో కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో మలేరియా జిల్లా అదనపు అధికారి చంద్రశేఖర్ తో కూడిన వైద్య బృందం గ్రామానికి చేరుకుంది గ్రామ సర్పంచ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టి గ్రామంలో సప్లై చేయించారు. అనంతరం మెడికల్ క్యాంపును నిర్వహించి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ అరుణ్ కుమార్, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# లయన్స్ ఉత్సవాలకు డిప్యూటీ సీఎంకు ఆహ్వానం

కడప ఈ నెల 28వ తేదిన ప్రొద్దుటూరులో రాయలసీమ స్థాయిలో జరుగుతున్న లయన్స్ క్లబ్ 318 జే విభాగం ఉత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బీ అంజద్ బాషను లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆహ్వానించారు. ప్రొద్దుటూరు విభాగ ప్రతినిధి 316జే గవర్నర్ రామచంద్రప్రకాశ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ఫాస్ట్ గవర్నర్ లయన్ కె.మానస చిన్నపరెడ్డి, ప్రొద్దుటూరు లయన్ క్యాబినెట్ కార్యదర్శి సత్యం, కడప లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్లు బుధవారం కడప నగరంలోని డిప్యూటీ సీఎం కార్యాలయంలో ఆయనను కలిసి ఈ మేరకు ఆహ్వానపత్రాన్ని అందజేశారు. తాము నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలను ఆయనకు తెలియజేశారు. ప్రస్తుతం జరగనున్న సమావేశంలో రాయలసీమ స్థాయిలో లయన్స్ ప్రతినిధులందరూ పాల్గొంటారని, నిర్వహించాల్సిన సామాజిక సేవా కార్యక్రమాల గురించి నిర్ణయాత్మక చర్చలు జరగనున్నాయని వారు డిప్యూటీ సీఎంకు వివరించారు. ఇదే సందర్భంగా నూతన సభ్యులను కూడా చేర్చుకోనున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం స్పందిస్తూ లయన్స్ సేవలు ప్రశంసనీయమని, తాను తప్పక ఈ కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ దేవతి రవి, కొండూరు జనార్దన్ రాజు తదితరులు పాల్గొన్నారు

# సచివాలయం లో రెవిన్యూ సేవల పట్ల కలెక్టర్ అసంతృప్తి

**మూడు నెలలుగా ఒక్క మ్యుటేషన్ జరగని సచివాలయం**

**విఆర్ఒకు షోకాజ్ నోటీసు**

అల్లూరి దుంబ్రిగుడా బిమండలం కొర్ర సచివాలయంలో అందిస్తున్న రెవిన్యూ సేవలు సరిగా అందించటం లేదని కలెక్టర్ సుమిత్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేసారు. సచివాలయం నుండి గత మూడు నెలలుగా ఒక్క మ్యుటేషన్ కుడా నిర్వహించకపోవటం పట్ల అసహనం వ్యక్తపరిచిన కలెక్టర్ సంబంధిత విఆర్ఒ కు షోకాజ్ నోటీసు జారీ చేసారు. గురువారం కలెక్టర్ దుంబ్రిగుడ మండలంలోని కొర్ర సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అక్కడ నిర్మిస్తున్న నూతన సచివాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ మరో రెండు నెలల్లో భవన నిర్మాణం పూర్తి చేసి అద్దె భవనం నుండి సచివాలయంకు తరలించాలని కాంట్రాక్టర్ ను, సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ పరిధిలో అనేక మందికి రేషన్ కార్డులు లేకపోవటాన్ని తెలుసుకున్న కలెక్టర్ అందుకు మ్యుటేషన్లు జరగపోవటమే కారణమని గుర్తించారు. ఈ నేపధ్యంలో విఆర్ఒకు వివరణ కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా కార్యాలయ సమయంలో కార్యాలయంలోనే ఉండాలని, కార్యాలయ పని మీద బయటకు వెళ్తే తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సచివాలయంలోని మహిళా పోలీసులు అంగన్వాడి కేంద్రాలను తరచూ సందర్శించి పిల్లల పెరుగుదలను సంబంధిత యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పంచాయతి కార్యదర్శి తరచూ పాటశాలలు, అంగన్వాడి కేంద్రాలు సందర్శించి నివేదికలు సమర్పించాలన్నారు. అదేవిధంగా నాడు-నేడు కింద చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా పర్యవేక్షినీచాలన్నారు. ఈ పర్యటనలో డుంబ్రిగుడా సర్పంచ్, ఇఒఆర్డి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 117 ను వెంటనే రద్దు చెయ్యాలి:- ఎస్ఎఫ్ఐ డిమాండ్

ఎమ్మిగనూరు -ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు అజిత్ కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో దాదాపు 11 ప్రాథమిక పాఠశాలలు హై స్కూలుకు విలీనం కావడం జరిగింది దీనివల్ల విద్యార్థులు మరియు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారు పాఠశాలల విలీనం




వల్ల విద్యార్థులు రోడ్లు క్రాస్ చేసేటప్పుడు ఏదైనా ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు..ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు కి విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి తక్షణమే తరగతుల విలీనాన్ని ఆమోదించే జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్,సైఫుల్లా, నితీష్ పాల్గొన్నారు.

# రజకుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం




**సమావేశంలో మాట్లాడుతున్న రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి. గురుశేఖర్**

ఎమ్మిగనూరు --రజకుల సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు స్థలం ఘోరంగా విఫలం చెందుతున్నాయని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి. గురుశేఖర్. రజక ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సి. సిద్ధప్ప రజక వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సి. హనుమంతు ఆరోపించారు, గురువారం పట్టణంలో కెవిపిఎస్ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు ఎమ్మిగనూరు మంత్రాలయం ఆదోని ఆలూరు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు సి . మక్కన్న అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో రజక వృత్తిదారులపై జరుగుతున్న దాడులు ,దౌర్జన్యాలు ,సాంఘిక గ్రామ బహిష్కరణలు ,పట్టణ ప్రాంతాల్లో రజక మహిళలు ,రజక బాలికలు పై అత్యాచార హత్యలు కొనసాగడం జరుగుతున్నవని రాష్ట్ర ప్రభుత్వం వీటి నివారణ కొరకు రజకులకు సామాజిక రక్షణ చట్టం "ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ విద్యుత్ పోరాటంలో అమరుడైన సత్తెనపల్లి రామకృష్ణ గార్ల వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 11వ తారీఖు నాడు ఆదోనిలో సదస్సు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఏకీగ్రీవంగా నిర్ణయించిందన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో కూడా నేటికీ సామాజిక సేవ వృత్తిలో ఉన్న రజకులపై అగ్రవర్ణ పెత్తందారులు దాడులు, దౌర్జన్యాలు , అత్యాచార హత్యలు ,సాంఘిక గ్రామ బహిష్కరణలు నిర్వహించడం కారణం నేటి వరకు పాలించిన పాలకులు ,ప్రభుత్వ అధికారులు రజకుల సమస్యలపై నిర్లక్ష్య వైఖరి అవలంబించడమే కారణమని వారు పేర్కొన్నారు .నేటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా రజకుల సమస్యలు పరిష్కారం చేస్తామని రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని వాగ్దానం హామీ ఇచ్చి, గడచిన మూడు సంవత్సరాలు కాలంలో రజకుల పట్ల రాష్ట్రవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబించిందని వారు పేర్కొన్నారు .గడచిన మూడు సంవత్సరాలు కాలంలో రాష్ట్ర రాజధానికి అతి చేరువులో ఉండ జిల్లాల్లో కూడా రజకులపై నిత్యం దాడులు ,దౌర్జన్యాలు, అక్రమ కేసులు ,గ్రామ సాంఘింక బహిష్కరణలు నిర్వహించడం జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ఇంటిలిజెంట్ రిపోర్ట్స్ గమనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రజకులను చిన్నచూపు చూడటం వలన ఈ విధానాలు పరంపర కొనసాగుతున్నదని ,ఇప్పటికి తీవ్ర అన్యాయానికి గురవుతున్న రజకుల సాంఘిక భద్రత ,రక్షణ కొరకు ఎస్సీ ఎస్టీ తరహాలో "రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం కోసం అన్ని మండలాలలో సమావేశాలు నిర్వహించి అనంతరం అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సెప్టెంబర్ 25వ తారీకు జరిగే ఒక్కరోజు రిలే దీక్షను నిర్వహించాలని జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించినది. కావున ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో. కర్నూల్ ఓల్డ్ సిటీ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసులు. అధ్యక్షురాలు సి.జయమ్మ కర్నూల్ న్యూ సిటీ కార్యదర్శి సి శేషాద్రి. అధ్యక్షుడు రాముడు జిల్లా కమిటీ సభ్యులు రమణ. జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ శేఖర్ బాబు. హోళగుంద్ధ నాగరాజు. ఆదోని ఉ రుకుందు రామన్న. ఓర్వకల్ వెంకటేశ్వర్లు. హోల్వి రమేష్. సీఎం. మంత్రాలయం యూత్ లీడర్ బసన్న. గోనెగండ్ల మండలం నాయకులు వాసు. నాగరాజు. శ్రీరాములు. రంగన్న. మధు. నందవరం మండలం వెంకటేశ్వర్లు. శ్రీనివాసులు. కనకవీడు గోవిందు. ఎమ్మిగనూరు పట్టణం నాయకులు ఈరన్న. తిమ్మాపురం ఉరుకుందు. గూడూరు మండలం రమేష్. శేషన్న. తదితరులు పాల్గొన్నారు.

# బి. పి. మండల్ గారి 104 వ.జయంతి వేడుకలు....



కర్నూల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదోని ఆఫీసులో బి పి మండల్ గారి 104 వ జయంతి వేడుకను ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుడిసె శివన్న ఘనంగా నిర్వహించారు. శివన్న మాట్లాడుతూ సామాజిక న్యాయం పరిరక్షకుడు.సమాజ నిర్మాణ సాధకుడు.సామాజిక తత్వవేత్త. సంఘసంస్కర్త. బీహార్ మాజీ ముఖ్యమంత్రి. 27% రిజర్వేషన్ల పితామహుడు.మండల్ కమిషన్ ఛైర్మన్.బి.పి.మండల్ మహనీయుడు లాంటి జయంతి మిఠాయిలు పంచి జరుపుకున్నాం. సమగ్రమైన,శాస్త్రీయమైన కులగణన జరగాలి. మండల్ కమిషన్ సిఫార్సులు పూర్తిగా అమలు చెయ్యాలి. నేటికీ కూడా ఓబిసి లకు కులగణన జరగపోవడానికి కారణం నేటి వరకు పాలించిన పాలకుల నిర్లక్ష్యమే కావున ఇప్పటికైనా ప్రపంచంలో కోడి కుక్క జంతువులను అలాగే అడవుల్లో ఉండే పులులకు జింకలకు లెక్కలు ఉన్నాయి కానీ ఓబీసీలకు మాత్రం నేటికీ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన కుల గణన చేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందని గుడిసె శివన్న అన్నారుజై జ్యోతి రావు పూలే... జై భీం .జై మండల్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ తదితరులు పాల్గొన్నారు

# నాడు నేడు పనులకు భూమి పూజ

తుగ్గలి విద్యార్థులందరికీ విద్యను అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం విధ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు వైఎస్సార్సీపీ నాయకులు శభాష్ పురం హనుమంతు తెలియజేశారు.గురువారం గుడిసె గుప్పరాళ్ల గ్రామంలోనే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నాడు నేడు పథకం ద్వారా రూ 20 లక్షల అభివృద్ధి పనులు చేసేందుకు వైఎస్ఆర్సీపీ నాయకులు శభాష్ పురం హనుమంతు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విద్యా కమిటీ చైర్మన్ కె.ఈ నాగవేణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హనుమంతు మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీదేవి సహకారంతో శభాష్ పురం గ్రామ పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రస్తుతం నాడు-నేడు పథకం ద్వారా గుడిసె గుప్పరాళ్ల గ్రామంలోనే విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలో 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరుగుతుందన్నారు.విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం అమ్మ ఒడి,జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి గృహం వంటి పథకాలను విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ అశ్వని,డిజిటల్ అసిస్టెంట్ లావణ్య, ఉపాధ్యాయులు కవిత,కళ్యాణి ,ఫీల్డ్ అసిస్టెంట్ సందీప్,వార్డ్ మెంబర్లు,వాలంటీర్లు,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్ ఘడ్ పర్యటనకు నగర మేయర్

కర్నూలు కర్నూలు నగర మేయర్ బి.వై. రామయ్య శుక్రవారం ఛత్తీస్ ఘఢ్ రాష్ట్ర పర్యటనకు వెళ్ళనున్నారు.చత్తీస్ ఘడ్ లోని రాయ్పూర్ నగరంలో జరగనున్న ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ వారి 51వ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొనున్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి విమానంలో రాయ్పూర్ వెళ్ళి, శని, ఆది వారాల్లో ఏ.ఐ.సి.ఎం. సమావేశాల్లో పాల్గొని తిరిగి సోమవారం కర్నూలు నగరానికి రానున్నారు.కాగ ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు విధివిధానాల్లో చేయాల్సిన మార్పులు, గతంలో అమలు చేసిన పథకాలను మళ్ళీ అమలు, నూతన పథకాలు, మున్సిపల్ కార్పొరేషన్ హక్కులు, చెత్త రీసైక్లింగ్, త్రాగునీటి, క్లీన్ సిటీ, ప్లాస్టిక్ బిన్ సిటి వాటిలకు ప్రత్యేక నిధులు వంటి అంశాలను ప్రస్తావించడానికి మేయర్ ఇప్పటికే సమగ్ర నివేదికలను నగర పాలక సంస్థ అధికారులతో తెప్పించుకున్నారు.

# తిరుమలలో ప్రముఖులు


తిరుపతి తిరుమల శ్రీవారి పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.. ఇవాళ ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్, కేంద్ర సహాయక మంత్రి రామేశ్వర్ తిలీ, మాజీ రాజ్యసభ సభ్యుడు టిజీ వేంకటేష్, కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. అనంతరం వీరికి రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు..

# రకుల్ జోడీ ఒకే..మరి ప్రగ్యా జైశ్వాల్ సంగతేంటి?



రకుల్ ప్రీత్ సింగ్- జాకీ భగ్నాని ప్రేమ వ్యవహారం బహిర్గతమే. ముంబై మొత్తం జంటగా చుట్టేసిన సందర్భాలెన్నో. ఇక విదేశీ వెకేషన్ల గురించైతే చెప్పాల్సిన పనిలేదు. ఖాళీ సమయం చిక్కితే ఫ్లైట్ ఎక్కి షికారు చేయడమే. పెళ్లి కాకుండానే ఫ్రెండ్స్ పెళ్లిళ్లు అన్నింటిని జంటగా చుట్టేస్తున్నారు. పనిలో పనిగా అదే సమయంలో అందుబాటులో ఉన్న ఫేమస్ లొకేషన్ స్పాట్స్..దేవాలయాల్ని సైతం సందర్శిస్తున్నారు.రకుల్ బాలీవుడ్ లో బిజీ అవుతోన్న నేపథ్యంలో మకాం పూర్తిగా ముంబైకి మార్చేసింది. అన్ని యాక్టివిటీస్ ని అక్కడ నుంచే కొనసాగిస్తుంది. జాకీ అండదండలు ఉన్నాయి. దీంతో రకుల్ కెరీర్ ని తెలివిగా ప్లాన్ చేసుకుంటుంది. తాజాగా ఈ జంట పబ్ లో తీసుకున్న సెల్ఫీ ఒకటి నెట్టింట వైరల్ గా మారింది. అందులో రకుల్ పక్కనే జాకీ కనిపిస్తున్నాడు. ఇది రొటీన్.మరోవైపు ప్రగ్యా జైశ్వాల్ కూడా అక్కడే ఉంది. ఆమె పక్కనే ఎవరో కొత్త పర్సన్ కనిపిస్తున్నాడు. ఇంత వరకూ ప్రగ్యా ఇలా కనిపించింది లేదు. స్నేహితులతో సెల్ఫీలు దిగి ఇన్ స్టాలో పోస్ట్ చేసింది కూడా లేదు. తొలిసారి ఓ సెల్ఫీ వైరల్ అవ్వడంతో సందేహాలెన్నో. దీంతో నెటి జనులు ఎవరా? వ్యక్తి...ప్రగ్యా ప్రియుడా? స్నేహితుడా? అంటూ అప్పుడే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రగ్యా ఇంత వరకూ ప్రమలో పడింది లేదు. డేటింగ్ లు చేసింది లేదు. కెవలం కెరీర్ పైనే ఫోకస్ పెట్టి పనిచేసింది. అయితే ఇప్పుడు పెద్దగా అవకాలు లేక ఖాళీగానే ఉంటుంది. చేసినంత కాలం ప్రయత్న లోపం లేకుండా ట్రై చేసింది. టాలీవుడ్ లో క్రిష్-బాలయ్య తప్ప ఇంకెవరూ ఎంకరేజ్ చేయలేదు. బాలీవుడ్ లో అయితే ఛాన్సే లేదు.సల్మాన్ ఖాన్ లాంటి హీరో ప్రోత్సహిద్దాం..పైకి తీసుకొద్దామని ట్రై చేసాడు. కానీ అనివార్య కారణాల వల్ల సల్మాన్ సినిమా నుంచి మధ్యలోనే తప్పుకోవాల్సి వచ్చింది.దానికి సల్మాన్ బాధ్యుడు కాదండోయ్. కొన్ని వ్యక్తిగత కారణలతో దర్శకుడు ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పించాడు. అందుకు ప్రగ్య ఎంతగానే బాధపడింది కూడా. బాలీవుడ్ లో అమ్మడి పరిస్థితి ఇలా ఉంది.

# తరుణ్ భాస్కర్ కొత్త సినిమా షురూ



పెళ్ల చూపులు సినిమా తో దర్శకుడిగా మంచి పేరు దక్కించుకున్న తరుణ్ భాస్కర్ మెల్లగా సినిమాలు చేస్తూ వస్తున్నాడు. ఈయన దర్శకత్వంలో ఆ మధ్య వచ్చిన ఈ నగరానికి ఏమైంది సినిమా కూడా పాజిటివ్ రెస్పాన్స్ ను దక్కించుకున్న విషయం తెల్సిందే. దర్శకుడిగా సినిమా ట్రైల్స్ చేస్తూనే మరో వైపు నటుడిగా పలు సినిమాల్లో నటించాడు.చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటించి నటుడిగా మంచి పేరు దక్కించుకుని హీరోగా కూడా సినిమాలు చేయాలి అన్నంతగా డిమాండ్ వచ్చిన ఈ సమయంలో మళ్లీ దర్శకత్వం వైపు తరుణ్ భాస్కర్ అడుగులు వేస్తున్నాడు.చాలా రోజులుగా తరుణ్ భాస్కర్ దర్శకత్వం లో కీడా కోలా అనే సినిమా రాబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఆ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు లాంచనంగా జరిగాయి.షూటింగ్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాల్లో ప్రముఖ నిర్మాత సురేష్ బాబు పాల్గొన్నాడు. ఇంకా హీరోలు సిద్ధార్థ్.. తేజ సజ్జా తో పాటు మరి కొందరు ప్రముఖులు కూడా హాజరు అయ్యారు. ఈ సందర్బంగా సినిమా యూనిట్ సభ్యులకు అతిథులు బెస్ట్ విషెష్ చెప్పారు.విజి సైన్మా బ్యానర్ లో రూపొందుతున్న ఈ సినిమాకి దర్శకత్వం తో పాటు రచన కూడా తరుణ్ భాస్కర్ చూస్తున్నాడు. ఈ సినిమా ను పాన్ ఇండియా స్థాయి లో రూపొందించబోతున్నట్లుగా యూనిట్ సభ్యులు పేర్కొన్నారు. ఇంకా నటీ నటులు సాంకేతిక నిపుణులు ఫైనల్ అవ్వని ఈ సినిమా ను 2023 లో భారీ ఎత్తున దేశ వ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయబోతున్నట్లు పేర్కొన్నారు.

# దిగజారిన బాలీవుడ్ ప్రతిష్ఠను కాపాడేది ఆ ఒక్కటే!?

బాలీవుడ్ లో వరుసగా భారీ చిత్రాలు విడుదలై డిజాస్టర్లుగా నిలిచిన సంగతి తెలిసిందే. పృథ్వీరాజ్ సామ్రాట్- రక్షాబంధన్- లాల్ సింగ్ చడ్డా తీవ్రంగా నిరాశపరిచాయి. హిందీ హీరోలకు ఎంపికలు తెలియడం లేదంటూ తీవ్ర విమర్శలు చెలరేగుతున్నాయి. తెలుగు నుంచి అనువదించి రిలీజ్ చేసిన కార్తికేయ 2 లాంటి చిన్న సినిమా హిందీ బెల్ట్ లో విపరీతమైన క్రేజ్ తో ఆడుతుండడం సంచలనమైంది.అందుకే ఇప్పుడు బాలీవుడ్ కి లైఫ్ సేవర్ ఒకటి కావాలి. సెప్టెంబర్ లో ప్రధానంగా బ్రహ్మాస్త్ర- విక్రమ్ వేద అనే రెండు భారీ సినిమాలు ఆధిపత్యం చెలాయించేందుకు వస్తున్నాయి. ఈ రెండిటిలో ఏది బాలీవుడ్ ని కాపాడుతుంది? అన్నది ఇప్పుడు డిబేట్ గా మారింది. బ్రహ్మాస్త్ర గురించి కొన్ని విషయాలు చాలా కాలం నుండి బయటికి వస్తున్నా కానీ.. 'విక్రమ్




వేద' రేసులో వెనకబడి ఉంది. ఈ బృందం ఎటువంటి ప్రచార మెటీరియల్ ని ఇంతవరకూ రివీల్ చేయలేదు. విక్రమ్ వేద టీజర్ ను విడుదల చేయాలని మేకర్స్ ను డిమాండ్ చేస్తూ అభిమానులు కొన్ని వారాల నుండి సోషల్ మీడియాలో పిచ్చిగా వేచి చూస్తున్నారు. ఎట్టకేలకు ఎంతగానో ఎదురుచూస్తున్న టీజర్ ఆగస్ట్ 24న విడుదల కానుంది.ఇంతలోనే హృతిక్ రోషన్ - సైఫ్ అలీ ఖాన్ నటించిన ఈ చిత్రం పరిశ్రమకు లైఫ్ సేవర్ అవుతుందని హామీ ఇస్తుందా? అంటూ నెటిజనుల్లో డిబేట్ వేడెక్కిస్తోంది. విక్రమ్ వేద టీజర్ స్నీక్ పీక్ పై అప్పుడే గుసగుసలు స్ప్రెడ్ అవుతున్నాయి. ఈ మూవీ బ్లాక్ బస్టర్ కొట్టేందుకు అవసరమైన అన్ని రకాల ఎలిమెంట్స్ ని కలిగి ఉందని ఈ టీజర్ స్నీక్ పీక్ స్పష్టం చేసిందని గుసగుస వినిపిస్తోంది.ఒక నిమిషం 46 సెకన్ల నిడివి గల ప్రోమో ఈ చిత్రం థీమ్ ను రివీల్ చేస్తుంది. హృతిక్ రోషన్ -సైఫ్ అలీ ఖాన్ పాత్రల మధ్య ఘర్షణను క్లుప్తంగా చూపుతుంది. సైఫ్ నిస్సందేహంగా మరోసారి తనదైన ముద్ర వేస్తాడు. అతని స్లో-మోషన్ వాకింగ్ స్టైల్..హీరోయిక్ లుక్ దానికి తగ్గట్టుగా ఉన్నాయనేది గుసగుస. హృతిక్ రోషన్ విషయానికొస్తే .. అతడు టీజర్ ఆద్యంతం ఎలా డామినేట్ చేసాడనేది చూసి తీరాలి. అతని బాడీ లాంగ్వేజ్ .. లుక్ పనితీరు సర్ ప్రైజింగ్ గా అనిపిస్తాయి. హృతిక్ ఇంతకు ముందు ప్రయత్నించిన వాటికి భిన్నంగా కనిపిస్తాడు. సన్ గ్లాసెస్ ధరించి అతని స్లో మోషన్ వాకింగ్ స్టైల్ కి థియేటర్లలో చప్పట్లు ఈలలు ఖాయమనేది టాక్.ఎనర్జిటిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రత్యేక ముద్ర వేస్తుంది. ఈ మూవీ క్లాస్ మాస్ ఆడియెన్ ను మెప్పిస్తుంది. దర్శక ద్వయం పుష్కర్ గాయత్రి రీమేక్ వెర్షన్ ను ఒరిజినల్ కంటే గొప్పగా రూపొందించారు. హృతిక్ రోషన్ విలన్ స్టైల్ స్మైల్ షాట్ టీజర్ లో చాలా సార్లు చూపిస్తారు. కానీ దీనికి ఒక ఉద్దేశ్యం కూడా ఉంటుంది. మనం సినిమాను చూసిన తర్వాత ఇది ఎందుకు అనేది అర్థమవుతుంది.వరుస ఫ్లాపులతో బాలీవుడ్ బెంబేలెత్తుతున్న తరుణంలో విక్రమ్ వేద టీజర్ పరిశ్రమకు ఆశలు నింపుతుందని ఊపిరి పీల్చుకోవడానికి సహాయపడుతుందని కూడా టాక్ వినిపిస్తోంది. ఇది మాస్ - క్లాస్ లకు నచ్చే ఆదర్శవంతమైన చిత్రమవుతుందని కూడా విశ్లేషిస్తున్నారు. సెప్టెంబర్ 30 న విడుదలవుతున్న ఈ చిత్రం ప్రతిచోటా భారీ ఓపెనింగ్స్ రాబట్టడం ఖాయమని అంచనా వేస్తున్నారు. టీజర్ అంతగా ప్రభావం చూపుతుందని ట్రైలర్ తో పతాక స్థాయికి క్రేజు చేరుతుందని కూడా టాక్ స్ప్రెడ్ అవుతోంది.

# టోర్నీ చరిత్రలో అతడే ఇప్పటి వరకు టాపర్! కానీ కోహ్లి మాత్రం..

ఆసియా కప్ 15వ ఎడిషన్ రెండు రోజుల్లో ఆరంభం కానుంది. దుబాయ్ వేదికగా ఆగష్టు 27న శ్రీలంక- అఫ్గనిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్‌తో ఈ మెగా ఈవెంట్‌కు తెరలేవనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్-2022కు సన్నాహకంగా భావిస్తున్న ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో దుమ్మురేపేందుకు క్రికెటర్లు సిద్ధమవుతున్నారు.

ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌లో దూకుడైన ఆట తీరుతో పరుగుల దాహం తీర్చుకునేందుకు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి సహా పాకిస్తాన్ సారథి బాబర్ ఆజం, ఫఖర్ జమాన్ వంటి ఆటగాళు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి.. ఈ మెగా టోర్నీలో ఇప్పటి వరకు అత్యధిక పరుగులు సాధించిన టాప్-10 బ్యాటర్లు ఎవరో తెలుసా?

1. సనత్ జయసూర్య

శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్యకు ఆసియా కప్ టోర్నీలో అద్భుత రికార్డు ఉంది. ఎడమచేతి వాటం గల ఈ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ ఈ ఈవెంట్‌లో 53.04 సగటుతో 1220 పరుగులు సాధించాడు. 25 మ్యాచ్‌లలో ఈ మేరకు స్కోరు చేశాడు. తద్వారా ఇప్పటి వరకు ఈ లిస్టులో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇక జయసూర్య 2011లో చివరిసారిగా తన అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ఆడాడు. 2. కుమార సంగక్కరశ్రీలంక మాజీ కెప్టెన్ కుమార్ సంగక్కర ఆసియా కప్‌లో 24 మ్యాచ్‌లు ఆడి 1075 పరుగులు చేశాడు. తద్వారా అత్యధిక పరుగుల వీరుల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. 3. సచిన్ టెండుల్కర్ఆసియా కప్ చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన భారత క్రికెటర్ల జాబితాలో టీమిండియా దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండుల్కర్‌ది అగ్రస్థానం. ఈ ఈవెంట్‌లో సచిన్ 21 మ్యాచ్‌లలో 51.10 సగటుతో 971 పరుగులు సాధించాడు. అయితే, టోర్నీలో మొత్తంగా సనత్ జయసూర్య, సంగక్కర తర్వాతి స్థానం(నంబర్ 3)లో నిలిచాడు. 4. షోయబ్ మాలిక్పాకిస్తాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్‌కు ఈ టోర్నీలో మంచి రికార్డు ఉంది. కుడిచేతి వాటం గల ఈ ఆల్‌రౌండర్ 21 మ్యాచ్‌లలో 64.78 సగటుతో మొత్తంగా 907 పరుగులు సాధించాడు. 5. రోహిత్ శర్మటీమిండియా ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మకు ఆసియా కప్ టోర్నీలో మెరుగైన రికార్డు ఉంది. ఈ ఈవెంట్‌లో 27 మ్యాచ్‌లలో హిట్‌మ్యాన్ 883 పరుగులు సాధించాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**